నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
గురువారం | జనవరి 16, 2025 | www.navatelangana.com



ఎన్‌పీడీసీఎల్‌కు నాలుగు అవార్డులు

- కొత్త సాంకేతికతతో మెరుగైన సేవలు
- సీఎండీ వరుణ్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌పీడీసీఎల్) కంపెనీకి నాలుగు ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అవార్డులు దక్కాయి. ఈనెల 11న కర్నాటకలోని బెల్గాంలో 25వ రెగ్యులేటరీ అండ్ పాలసీ మేయర్స్ రిట్రీట్ జరిగింది. ఈకార్యక్రమంలో టీజీ ఎన్‌పీడీసీఎల్‌కు నాలుగు అవార్డులు దక్కాయి. ఈఅవార్డులను సీజీఎం ఆపరేషన్ కె.రాజు చౌహాన్ అందుకున్నారు. ఈఅవార్డులను, సర్టిఫికెట్లను బుధవారం హన్మకొండలోని విద్యుత్ భవన్‌లో సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డికి ఇన్‌ఛార్జ్ డైరెక్టర్లు, సీజీఎంలు కలిసి అందజేశారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగైన సేవలందించడం వల్ల ఈఅవార్డులు ఇన్నోవేషన్ క్యాటగిరి కింద గెలుచుకున్నట్లు సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి తెలిపారు. అవుట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ అండర్ ది బెస్ట్ పెర్ఫార్మింగ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఎన్పీడిసిఎల్, డిస్ట్రిబ్యూటెడ్ సోలార్ జనరేషన్ ఇన్ టీజీ ఎన్‌పీడీసీఎల్, ఎరెక్షన్ ఆఫ్ 2/1/ఎంవీఎఆర్ కెపాసిటర్ బ్యాంక్స్ అండ్ 600 కెవిఎఆర్ లైన్ కెపాసిటర్స్, ఐఆర్‌డిఎ జిపిఆర్ఎస్ అనెబుల్డ్ ఇంటిగ్రేటెడ్ స్పాట్ బిల్లింగ్‌లకుగాను అవార్డులు సాధించడం జరిగిందని సీఎండి వివరించారు. వినియోగదారులకు ఉత్తమమైన సేవలు, మెరుగైన విద్యుత్ సరఫరా, పంపిణీ నష్టాల తగ్గుదల, సోలార్ ప్రోత్సాహం అందించినదుకుగాను ఈఅవార్డులు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 2014లో 24.49 మెగావాట్లు వున్న సోలార్ విద్యుత్తు, 2024కు 1,593 మెగావాట్లకు సోలార్ విద్యుత్‌ను పెంచామన్నారు. 45,720 కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ పెరిగిందన్నారు. ఇందుకు అవార్డు సాధించామని తెలిపారు. ఎరెక్షన్ ఆఫ్ 2/1 ఎంవీఎఆర్ కెపాసిటర్ బ్యాంక్స్ అండ్ 600 కెవీఎఆర్ లైన్ కెపాసిటర్స్ అవార్డు 1011 కెపాసిటర్ బ్యాంక్స్ 2 ఎంవీఎఆర్‌వీ, 553 కెపాసిటర్ బ్యాంక్స్ 2/1 ఎంవీఎఆర్ నష్టాలను తగ్గించడానికి, పవర్ ఫ్యాక్టర్ మెరుగుపరచడానికి దోహదపడిందన్నారు. 449 కెపాసిటర్ బ్యాంక్స్ 600 కెవిఎఆర్ లైన్ కెపాసిటర్స్ 11 కెవి ఓవర్ లోడెడ్ ఫీడర్‌ల మీద పెట్టడం వలన ఎంతగానో పవర్ ఫ్యాక్టర్ మెరుగుపడిందన్నారు. ఐఆర్‌డిఎ జిపిఆర్ఎస్ అనెబుల్డ్ ఇంటిగ్రేటెడ్ స్పాట్ బిల్లింగ్ అవార్డు బిల్లింగ్‌లో తప్పిదాలు జరుగకుండా ఎంతగానో తోడ్పడిందన్నారు. కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఎప్పటికప్పుడు వినియోగదారులకు మరింత ఉత్తమ సేవలు అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ డైరెక్టర్లు బి.అశోక్‌కుమార్, టి.మధుసూదన్, తిరుపతిరెడ్డి, సీఈలు రాజు చౌహాన్, అశోక్, కెఎన్ గుట్ట, జాయింట్ సెక్రటరీ కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీలక్ష్మీ చెన్నకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

- స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండలంలోని లింగగిరి గ్రామంలో శ్రీలక్ష్మీచెన్నకేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళ వారం లక్ష్మి చెన్నకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, దొంతి అవియుక్త్ రెడ్డి లు వెళ్లి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే, అవియుక్త్‌రెడ్డికి ఉత్సవ కమిటీ సభ్యులకు కండువా కప్పి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆర్థిక అభివృద్ధి జరగాలని కోరారు. అనంతరం అక్కల్‌చెడలోని దుర్గామాతను దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షుడు, జిల్లా కమిటీ, మండల బ్లాక్ కమిటీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పలు గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలతో మహిళలకు మానసిక ఉల్లాసం..

- ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల

నవతెలంగాణ-కాశిబుగ్గ



వంటగదిలో, ఇంటి పనిలో నిత్యం శ్రమిస్తున్న మహిళలకు క్రీడల వల్ల మానసిక ఉల్లాసం లభిస్తుందని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం ఖిలా వరంగల్ పడమర కోటలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఠాగూర్ భవాని అధ్యక్షతన ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రత్నమాల మాట్లాడుతూ ముగ్గుల పోటీల వలన మహిళలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చన్నారు. ఇంట బయట ఎంతో శ్రమించి పనిచేసిన మహిళలు ఇప్పటికీ వివక్షతకు గురవుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యపానాన్ని అరికడుతామని అధికారంలోకి వచ్చాక విచ్చలవిడిగా మద్యాన్ని అమ్ముతున్నారని తద్వారా మహిళలపై తీవ్రమైన హింస పెరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన నిత్యవసర సరుకుల ధరలతో సామాన్యులు పౌష్టికాహారానికి దూరమవుతున్నారన్నారు. సరైన పని లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి ప్రజలపై పెంచిన నిత్యవసర సరుకుల భారాలను వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేరళ ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు రేషన్ షాపులలో 14 రకాల నిత్యవసర సరుకులు ఇవ్వాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో తోటకూర దిశ, బొల్లం రవళి, గుండు పద్మ, తీగల ఉమా, మాధవి, కృష్ణవేణి, రజిత, భాగ్యమ్మ స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

నిమ్న కులాల ఖైదీలకు న్యాయం చేయండి

- తెలంగాణ శ్రీనివాస్‌నాయక్



నవతెలంగాణ-నెక్కొండ

యావత్ భారత దేశంలో నిమ్న కులాల వారు తెలిసి, తెలియకో, పేదరికం, నిరక్షరాస్యతతో చిన్న చిన్న నేరాలకు పాల్పడి జైలు జీవితం గడపడంతో వారి కుటుంబసభ్యులు సామాజికంగా, ఆర్థికంగా దుర్భర, దారిద్ర జీవనం గడుపుతున్నందున మిన్న కుల ఖైదీలకు న్యాయం చేయాలని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ కోరారు. జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్‌ని ఉద్యమ గిరిజన నేత తెలంగాణ శ్రీనివాస్‌నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ దేశంలో నిమ్న కులాలవారు పేదరికం, నిరక్షరాస్యతతో నేరాలకు పాల్పడి జైలు జీవితం గడపడంతో వారి కుటుంబ సభ్యులు సామాజికంగా, ఆర్థికంగా దుర్భర జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖైదీల కుటుంబంలో ఆనంద నింపడం కోసం తక్షణమే కోర్టు భవనాలలో చాంబర్ ఆఫ్ లోకో ఆర్డినెన్స్ కమిటీ, అండర్ ట్రాయల్ ప్రైజేషన్ కమిటీ, ఎగ్జిక్యూటివ్ బాడీ కమిటీ తక్షణమే ఏర్పాటు చేస్తే క్రమశిక్షణ ఖైదీల కుటుంబాలకు భరోసా దక్కుతుందన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్ల గోడలపై నిమ్న కులాల వారి ఫోటోలే ఉన్నాయని వారి సత్ప్రవర్తనను చూసి తొలగించాలని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ కోరారు. అలాగే మహబూబాబాద్ నుండి వయా నాగారం మీదుగా వయా పెద్ద కోర్పోల్ మీదుగా ఆధ్యాత్మిక దేవాలయం వేములవాడ వరకు బస్సు సర్వీసులను కొనసాగించాలని, తెలంగాణ శ్రీనివాస్ నాయక్ కోరగా హుస్సేన్ నాయక్ సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చెలగోల రజిత వెంకటేష్, రాములు, శ్రీను, లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కట్ర్యాల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మండల పరిధిలోని కట్ర్యాల గ్రామంలో శ్రీమల్లికార్జున స్వామి స్వామివారిని ఎమ్మెల్యే కేఆర్ నాగరజు దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఒగ్గు పూజారులు వారికి స్వాగతం పలికి శేష వస్త్రాలతో ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ కట్టా వెంకటయ్య, వర్ధన్నపేట ఎఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, డైరెక్టర్ కర్ర మాలతి, శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యానారాయణ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్‌రావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రకాష్, కట్ర్యాల గ్రామ పార్టీ అధ్యక్షుడు సతీష్‌గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పోశాల వెంకన్నగౌడ్, శ్రీపాద సతీష్, తీగల సునీతగౌడ్, అక్బర్, గుజ్జ రవీందర్‌రెడ్డితో పాటు మండల, నాయకులు గ్రామ ప్రముఖులు పాలు పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, భక్తులు, ఆలయ కమిటీ పాలకమండలి సభ్యులు, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

నాలుగు పథకాల అమలుకు అధికార యంత్రాంగం కసరత్తు..

- 21 నుండి గ్రామసభలు
- 'కులగణనే' ప్రాతిపాదిక
- గ్రామసభల్లో అర్హుల జాబితాలు

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న నాలుగు పథకాలకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో కసరత్తు చేస్తుంది. ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే ఆధారంగానే పలు పథకాలకు లబ్దిదారులను ఎంపిక చేసే పనిలో యంత్రాంగం వుంది. రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లపై అధికారులు మండలస్థాయి అధికారులతో ఇప్పటికే సన్నాహక సమావేశాలను నిర్వహించారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, డిఆర్‌డిఓలు, డిఎస్‌ఓలతో సన్నాహక సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో కలెక్టర్లు జిల్లాలో ఆయా శాఖల వారిగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. ప్రస్తుతం మండలస్థాయిలో ఈఅవగాహన సదస్సులు జరుగుతున్నాయి. ఈఅవగాహన సదస్సులలో మండలస్థాయిలో ఎంపిడివో, పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామస్థాయి బృందాలు పాల్గొంటున్నాయి.

'కులగణన'నే కీలకం

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న ప్రవేశపెట్టనున్న నాలుగు కొత్త పథకాలకు కులగణనే కీలకం కానుంది. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేనే కులగణన అని కూడా పిలుస్తున్నారు. ఈసర్వేను నవంబర్ 3వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించారు. ఈసర్వే ఆధారంగానే అర్హులను ఎంపిక చేయడానికి అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈనెల 20వ తేదీలోపు ఈకసరత్తును పూర్తి



చేయడానికి పూర్తిస్థాయిలో కసరత్తు జరుగుతుంది. కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఈకులగణనే అర్హుల ఎంపికలో కీలకంగా మారింది. ఈసర్వేలో ఎవరైతే రేషన్‌కార్డులు, ఇండ్లు లేని వారున్నారో వారినే అర్హులుగా గుర్తించనున్నారు. రైతు భరోసాకు సంబంధించి గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు పథకంలోని అర్హులకు సంబంధించిన భూములలో లేఅవుట్ ప్లాట్లు అయిన భూముల రైతులను తొలగించనున్నారు. గుట్టలున్న భూములను సైతం తీసివేయనున్నారు. పడావు వున్న భూములకు సైతం రైతు భరోసా ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఆధార్‌కార్డు నెంబర్లు ఇప్పటికే అధికారుల వద్ద వుండడం వల్ల ఆ కార్డు నెంబర్లతో భూభారతిలో లబ్దిదారులను తనిఖీ చేసి నిర్ధారించుకునే ప్రక్రియ ప్రస్తుతం వేగంగా నడుస్తుంది. డిఆర్‌డిఓ అధికారుల వద్ద ఇప్పటికే ఉపాధి హామీ పథకం కింద నిరుపేద వ్యవసాయ కూలీల వివరాలున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో జాబ్‌కార్డులున్న వారిలో వంద రోజుల పనిలో కనీసం 20 రోజుల పని చేసిన వారిని డిఆర్‌డిఓ అధికారులు, సిబ్బంది గుర్తించే పనిలో వున్నారు. ఈనెల 20వ తేదీలోపు అర్హులను గుర్తించి జాబితాలను ఆయా మండల నోడల్ అధికారులకు ఇవ్వనున్నారు. ఈజాబితాలను మండల అధికారుల బృందం ఆయా గ్రామసభల్లో ప్రకటించనున్నారు. దీనిపై అభ్యంతరాలుంటే విచారణ చేసి తుది నిర్ణయం తీసుకుంటారు. కులగణన సర్వేలో రేషన్‌కార్డులు, ఇండ్లు కావాలని కోరిన వారిని ఇప్పటికే గుర్తించారు. వారి జాబితాను గ్రామసభల్లో ప్రకటించనున్నారు.

ఈనెల 21 నుండి గ్రామసభలు

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 4 పథకాలను ఈనెల 26వ తేదీ నుండి ప్రారంభించనున్న క్రమంలో ఈనెల 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సభల్లో లబ్దిదారుల జాబితాలను ప్రకటించనున్నారు. గ్రామసభలలో లబ్దిదారులను జాబితాలను అమోదించాక వారికే ఈపథకాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు సంబంధించి జిల్లా వ్యవసాయ శాఖ, డిఆర్‌డిఓల వద్ద వున్న వివరాలతోనే లబ్దిదారుల ఎంపిక జరుగుతుంది. కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే సమాచారంతో లబ్దిదారులను ఎంపిక చేయనున్నారు.

లక్కీ లాటరీతో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి లబ్దిదారులను లక్కీ లాటరీలో ఎంపిక చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తుంది. లబ్దిదారుల ముందే లక్కీడీప్‌తో లబ్దిదారులను ఎంపిక చేయడం వల్ల దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తద్వారా ఎవరీ ప్రమేయం లేకుండా నిజమైన లబ్దిదారులకే పథకాలు వర్తింపచేయడానికి అవకాశముంటుందని భావించడం వల్లే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.

సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా పటిష్ట కార్యాచరణ

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

నవతెలంగాణ-వరంగల్



అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నట్లు, అందుకుగాను ఈనెల 16 నుండి 20 వరకు నిర్వహించే క్షేత్ర స్థాయి పరిశీలన, 21 నుండి 25 వరకు గ్రామ, వార్డు సభలకు జిల్లా ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు పథకాల క్షేత్ర స్థాయిలో పరి శీలన, గ్రామసభల నిర్వహణకు జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి ని జిల్లా నోడల్ అధికారిగా నియమించినట్లు, పథకాల వారిగా రైతు బంధుకు జిల్లా వ్యవసాయ అధికారిని, ఇందిరమ్మ ఆత్మీయ పథకానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్‌డీవో)ను, రేషన్‌కార్డులకు జిల్లా పౌరసరఫరాల అధికారి, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి జిల్లా పరిషత్ సీఈవోను నోడల్ అధికారిగా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 11 మండలాలు, 32 జిడబ్ల్యూఎంసీ వార్డులు, నర్సంపేట, వర్ధన్నపేట వార్డులకు మండల ప్రత్యేక అధికారుల పర్య వేక్షణలో బృందాలను నియమించడం జరిగిందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రూ.12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుం బాలకు ఏడాదికి రూ.12 వేలు అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈపథకం వర్తిస్తుందన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామన్నారు. జనవరి 16 నుండి 20 వరకు గ్రామ, వార్డులలో ఆయా బృం దాలు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారని, జనవరి 21 నుండి 25 వరకు గ్రామ, వార్డు సభలు నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత, ఏగ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎంపీడీవోలను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 3424 కు సంప్రదించాలని కలెక్టర్ ఆప్రకటనలో కోరారు.

అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు

- నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్



ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులకు అందేలా అంకితభావంతో కృషి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. బుధవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాల యంలో కమిషనర్ అశ్విని తానాజీ వాకడే దేతో కలసి వార్డు ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో జనవరి 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాల (రైతు భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లు) విధివిధానాలు, ప్రభుత్వ మార్గదర్శకాలపై మేయర్ అవగాహన కల్పించారు.ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిడబ్ల్యూఎంసీ వ్యాప్తంగా నోడల్ అధికారుల పర్యవేక్షణలో నియమించిన వార్డు ప్రత్యేక అధికారులు, బృందాలు సానుకూల దృక్పథంతో, నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16 నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వే లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేసి, 21 నుంచి 25 వరకు నిర్వ హించే వార్డు సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సందేహాలు నివృత్తికి బల్దియా ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నంబర్1800 425 1980, మొబైల్ నెం. 9701999645 ఏర్పాటు చేసినట్లు మేయర్ తెలిపారు. ఈసమావేశంలో అదనపు కమిషనర్ జోనా, వరంగల్ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ప్రత్యేక అధికారులు పుష్పలత, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, పన్నుల అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సర్వమతాల సమ్మేళనానికి ప్రతీక అన్నారం షరీఫ్ దర్గా..

- నేటి నుండి ఉర్సు
- ఉత్సవాలు ప్రారంభం..

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్ దర్గా సర్వమతాల సమ్మేళనానికి ప్రతీకగా నిలుస్తుంది. తెలంగాణ జిల్లాలోనే పేరుగాంచిన హజ్రత్ సయ్యద్ యాకూబ్ షా వలీ దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రతి ఏటా మూడు రోజుల పాటు ఇక్కడ అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఉత్సవాలు నిర్వహించేందుకు వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. అన్నారం షరీఫ్ యాకూబ్ బాబా ముస్లీం దేవుడే అయినా ఆయనను దర్శించుకునేందుకు వచ్చే వారిలో 90 శాతం హిందువులే ఉండడం ఇక్కడ విశేషం. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రతి గురు, శుక్ర, ఆదివారాల్లో భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై బాబాను దర్శించుకుంటారు. హిజ్రీ శకం ప్రకారం ప్రతి ఏటా రజబ్ నెలలో ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తారు. అన్నారంలో యాకూబ్ బాబా దర్గాతో పాటు గౌస్‌పాక్, మహబూబీమా, బోలేషావాళి, గుంషావళి దర్గాలు ఉన్నాయి. యాట, కోడి కందూరు చేయడం, తలనీలాలు సమర్పించుకోవడం డబ్బు, నగలు లాంటి కానుకలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఆర్థిక, ఆరోగ్య సంబంధమైన బాధపడుతున్న వారితో పాటు, సంతానం లేక బాధపడుతున్న దంపతులు దేవునికి మొక్కుకుంటే వారి కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం.

దర్గా చరిత్ర

అన్నారం షరీఫ్‌లో వెలసిన హజ్రత్ సయ్యద్ యాకూబ్‌బాబా అతని సోదరులు గౌస్‌పాక్, బోలేషావళి, గుంషావళి, సోదరి మహబూబీమా పవిత్రమూర్తుల చరిత్ర విశిష్టమైనది. వీరి కుటుంబం ఒక వడ్డీ వ్యాపారి వద్ద కొంత అప్పు చేశారు. ఆఅప్పు వడ్డీతో సహా పెరిగి తిరిగి చెల్లించలేనంత భారంగా మారింది. మరో వైపు వడ్డీ వ్యాపారి నుంచి ఒత్తిడి తీవ్రమైంది. ఈపరిస్థితుల్లో అప్పు తీర్చే మార్గం ఆలోచిస్తూ యాకూబ్ బాబా అతని సోదరులు, సోదరి మహబూబీమా అన్నారం వైపు పయనమయ్యారు. వీరు ఊరు విడిచి వెళుతున్నారని భావించిన వడ్డీ వ్యాపారి జీపులో వీరిని వెంబడించారు. గుర్రాలపై యాకూబ్ బాబా అతని సోదరులు వెళుతుండగా జీపులో వడ్డీ వ్యాపారి వీరిని అనుసరిస్తూ ప్రయాణం కొనసాగించాడు. అన్నారం షరీఫ్ చేరుకున్న బాబా చెరువు తూము విశాలంగా ఉండడంతో అందులోనే సేదతీరుతూ సజీవ సమాధి అయ్యాడు. అదే సమయంలో అన్నారం షరీఫ్‌లో వివిధ ప్రదేశాలలో ఉన్న అతని సోదరులు, సోదరి కూడ స్వర్గస్తులయ్యారు. ఇదేమి గమనించని వడ్డీ వ్యాపారి చెరువు తూము వద్దనే బాబా కోసం వేచి ఉన్నాడు. కొంత సేపటి తర్వాత యాకూబ్‌బాబా తెల్లని దుస్తులతో దగదగా మెరుస్తూ తూము నుంచి బయటకు వచ్చి వడ్డీ వ్యాపారికి ఇవ్వాల్సిన అప్పు మొత్తం చెల్లించి తిరిగి అంతర్థానమయ్యారు. ఇంతలోనే బాబా ఇచ్చిన డబ్బులు వ్యాపారి వద్ద మాయం కాగా అతని జీపు మంటల్లో తగలబడి పోయిందని పూర్వీకులు చెపుతున్నారు. వడ్డీ వ్యాపారి లబోదిబో అంటూ మొత్తుకుంటూ బాబాను వేడుకోగా తూములోనుంచి కొన్ని మాటలు వినిపించాయి. నేను దివ్యత్వం పొందానని భగవంతుని ఆదేశాల మేరకు భూమి పై ఉన్న మనుషుల బాధలు తీర్చడానికి ఇందులోనే ఉండాల్సి ఉందని చెప్పాడు. నీబాధలేకాక అందరి బాధలు తీర్చే బాధ్యత నా పై ఉందన్నారు. వడ్డీ వ్యాపారి తన తప్పు తెలుసుకుని ఆయనకు మనసులోనే శరణు కోరాడు. వెంటనే మాయమైన అతని డబ్బులు, తగలబడి పోయిన జీపు యధాస్థానంలో ప్రత్యక్షమయ్యాయి. వడ్డీ వ్యాపారి ఆ తూము పైనే కప్పు ఏర్పాటు చేసి బాబాకు దర్గా కట్టించారు. అప్పటి నుంచి ఇక్కడ నిత్య పూజలు జరుగుతున్నాయి. భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తూ వెలుగొందుతుంది.

నేటి నుండి ఉత్సవాలు ప్రారంభం

రియాజ్‌పాషా, వక్ఫ్ బోర్డు ఇన్స్‌పెక్టర్

ఈనెల 16 నుంచి ఉర్సు ఉత్సవాలు ప్రారంభమవుతాయని వక్ఫ్ బోర్డు ఇన్స్‌పెక్టర్ రియాజ్ తెలిపారు. 16న గంధం, 17న దీపా రాధన, అన్నదానం, 18న ఖతుముల్ ఖురాన్‌తో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు నిర్వహిస్తున్నామన్నారు. ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లకు వక్ఫ్ బోర్డు నుంచి రూ.8 లక్షల 50వేల నిధులు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. వరంగల్, హన్మకొండ, తొర్రూర్, నర్సంపేట, ఖమ్మం తదితర ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులు నడుస్తాయని తెలిపారు. ఉత్సవాల ప్రారంభోత్సవానికి వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, స్టేట్ వక్ఫ్‌బోర్డు నుంచి ఆఫీసర్లు తదితరులు హాజరవుతున్నట్లు ఆయన వివరించారు.

ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించాలి

- మండల ప్రత్యేక అధికారి సౌజన్య

నవతెలంగాణ-ఖానాపురం



ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి సౌజన్య అన్నారు. ఈసందర్భంగా వారు బుధవారం స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చసిన సమన్వయ సమావేశంలో వారు పాల్గొని మాట్లా డారు. ప్రభుత్వ పథకాలైన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులకు సంబంధించిన లబ్దిదారులను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను లబ్దిదారులుగా గుర్తిం చాలన్నారు. రైతు భరోసా పథకంలో భాగంగా సేద్యంలో ఉన్న భూములను గుర్తించి ఆ భూములకు మాత్రమే రైతు భరోసా అందించే విధంగా చూడాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భాగంగా 2023-24 సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజుల ఉపాధిని పొంది ఉన్న వారిని అర్హులుగా గుర్తించాలని, భూమిలేని నిరుపేదలను రేషన్ కార్డు లబ్దిదారులుగా ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లతోపాటు పథకాలకు సంబంధించిన వివరాలు ప్రభుత్వం అందిస్తుందని వాటిని అనుగుణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించి నివేదిక అందించాలని కోరారు. అనంతరం గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేసి లబ్దిదారుల ఎన్నిక పూర్తి చేసి ప్రభుత్వానికి అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సునీల్‌రాజ్, తహసీల్దార్ కిరణ్‌కుమార్, వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్, ఏపీవో సునీతలతోపాటు వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్దిదారుల గుర్తింపు

నవతెలంగాణ-నెక్కొండ



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్దిదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించనున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. నెక్కొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయశాఖ ఎడీఎ దామోదర్ రెడ్డి, తహసిల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సంసంబంధిత శాఖ అధికారులతో బుధవారం నాలుగు పథకాలపై సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ నెక్కొండ మండలంలో నేడు 16 నుంచి ఈనెల 20 వరకు టీం లీడర్ల పర్యవేక్షణలో సంబంధిత శాఖ అధికారులు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు పరిశీలన చేస్తారన్నారు. క్షేత్రస్థాయిలో లబ్దిదారుల ఇంటింటికి తిరుగుతూ గుర్తింపు చేపడితే అర్హులకు లబ్ది చేకూరుతుందన్నారు. ఈసమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ రవి, మండల వ్యవసాయాధికారి నాగరాజు, ఏఈ పీఆర్ రాజ్ కుమార్, మిషన్ భగీరథ ఏఈ, పశువైద్యాధికారి రామ్మోహన్‌రావు, ఏపీవో జాకబ్, సూపరింటెండెంట్ దయాకర్, ఆర్ఐ నరేందర్, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు..

సమర్థవంతంగా యూజీడీ సర్వే నిర్వహించండి

- కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



సమర్థవంతంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సర్వే నిర్వహించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయడానికి వివిధ ప్రాంతాలలో డ్రోన్ ద్వారా కన్సల్టెంట్స్ ఏజెన్సీ ద్వారా కొనసాగుతున్న సర్వేను కమిషనర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఉనికి చెర్ల పెంబర్తి చెరువు (హసన్‌పర్తి) కోట చెరువు, కాశిబుగ్గ ప్రాంతంలో కమిషనర్ పర్యటించి సర్వే కొనసాగుతున్న తీరు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఇన్‌ఛార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఈఈ శ్రీనివాస్, ఏసీపీ ఏర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

షరీఫ్ దర్గా ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ దర్గా లో ఉర్సు ఉత్సవాలను డీపీవో కల్పన, డిస్టిక్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్‌లు పరిశీలించి వచ్చే భక్తులకు యాత్రికులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ రియాజ్, పంచాయతీ కార్యదర్శి మోయిన్‌లకు పలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో దర్గా సిబ్బంది, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



17న ఎస్సీ కమీషన్ సభ్యుల రాక

- జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

షెడ్యూల్డ్ కులాలపరిరక్షణకు నియమించబడిన డైరెక్టర్,షెడ్యూల్డ్ క్యాస్ట్సఫర్ నేషనల్ కమీషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ఈనెల 17న శుక్రవారం జిల్లాకు రానున్నారు. 11గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల వారికి కల్పించిన హక్కుల, రక్షణల అమలు, బాధితులు, బాధిత కుటుంబానికి చెల్లించే బకా యిలపై సంబం ధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించున్నట్లు జిల్లా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తారు. అనంతరం సమీపంలోని ప్రదేశాలను సం దర్శిస్తారని పేర్కొన్నారు.

గోదా రంగనాథుల కల్యాణంలో ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 10 వ డివిజన్ కాపువాడలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో జరుగుతున్న శ్రీగోదాదేవి రంగనాథుల కళ్యాణ వేడుకల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకుని అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. గోదాదేవి రంగనాథస్వామి వారి చల్లని చూపులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని,ఆలయ అభివద్ధికి కావాల్సిన నిధులను అందిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు శోభనబోయిన కుమార్ యాదవ్, నాయకులు మాడిశెట్టి సతీష్, పల్లం రమేష్, మాడిశెట్టి రాజు, విన్నకోట సుబ్రహ్మణ్యం, మనోజ్, భిక్షపతి, రా జు, బక్కి రాజు, సదానందం, భక్తులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలు జవాబుదారితనంగా నిర్వహించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-ఆత్మకూరు

రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేసేందుకుగాను నిర్వహించే గ్రామసభలు జవాబుదారితనంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో మండలస్థాయి అధికారులతో నిర్వహించిన అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమం, గ్రామస్థాయి బందాలు, క్లస్టర్ స్థాయి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఈనెల 21 నుంచి 25 వరకు నిర్వహించే గ్రామసభలు ప్రభుత్వం అమలు చేయనున్న రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై నిర్దేశించిన భూములను, మైనింగ్ భూములను వివరాలు ఖచ్చితంగా సేకరించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం కొనుగోలు చేసిన భూముల వివరాలు సూచించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి సేకరించిన వివరాలను గ్రామపంచాయతీ నోటీసు బోర్డుపై వివరాలు ఉంచి అభ్యంతరాలను స్వీకరించాలని, సేకరించిన వివరాలను మండల స్థాయి అధికారులకు తెలియజేయాలన్నారు. లేఅవుట్ మినహా, పడావున్న భూములను కూడా రైతు భరోసా పథకానికి అర్హులుగా గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించినవిధంగా ఆదాయ వివరాలను సేకరించి అర్హులైన రేషన్‌కార్డుల జాబితాలు లబ్ధిదారులు మధ్య దళారులను ఆశ్రయించకుండా సరియైనరీతిలో అర్హులైన వారి జాబితాలు గ్రామ సభలో ప్రజలకు నివేదించాలని కలెక్టర్ తెలిపారు.

గ్రామ సభలకు ముందే ఒకరోజు ప్రజలను వచ్చి అభ్యంతరాలను సేకరించి, ఉన్నతాధికారుల సలహా మేరకు తుది జాబితాను తయారుచేసి గ్రామ సభలలో జాబితాను ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామసభల్లో స్థానిక లబ్ధిదా రులతో పాటు గ్రామస్థాయి ఇందిరమ్మ కమిటీలను కూడా ఆహ్వానించాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్ సర్వేలుఉన్నయెడల రేపటిలోగా పూర్తి చేయాలని సేకరించిన డేటాను పూర్తిస్థాయిలో భద్రంగాఉంచి కంప్యూటర్ రీజన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయికమిటీలు, సబ్‌కమిటీలు వారికి నిర్దేశించిన విధంగా పూర్తిస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్డీవో కె.నారాయణ, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రెడ్డి,ఏవో శ్రీనివాస్, ఎంపీఓ విమల, గ్రామపంచాయతీ కార్యదర్శులు, స్పెషల్‌అధికారులు, ఏఈఓలు, ఏఈవోలు, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకొండ వీరభద్రస్వామి జాతరకు పోటెత్తిన భక్తజనం







నవతెలంగాణ-భీమదేవరపల్లి

కొత్తకొండ వీరభద్రస్వామి జాతర కన్నులపండుగగా మంగళ, బుధవారాల్లో జరిగింది. జాతర పరిసర ప్రాంతమంతా సందర్శకులచే కిక్కిరిసింది. దేవాలయ పరిధి నుండి నాలుగు కిలోమీటర్ల మేరఎక్కడ చూసినా జనసంద్రంగా మారింది. అశేషభక్తజనం వీరభద్రస్వామిని దర్శించుకున్నారు. దర్శనం కోసం భారీ సంఖ్యలో గంటలసేపు వేచి చూడాల్సివచ్చింది. ప్రకృతి రమణీయతకు ఆనవాళ్లుగా ఉన్న అలనాటి కొండపై ఉన్న దేవాలయాన్ని దర్శించుకుని సేదా తీరారు.కాజీపేట ఏసిపి తిరుమల్ ఆధ్వర్యంలో 500 మంది పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు ఉల్లిగడ్డదామెర కుమ్మర వంశస్థులు వీరభవనంతో ఆలయంచుట్టూ ప్రదక్షిణలు చేస్తుండగా రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. దేవాలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌గుప్త, కమిటీసభ్యులు భక్తులకు ఇబ్బందులుకలగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి : మంత్రి పొన్నం

రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలనేదే ప్రభుత్వ ఉద్దే శమని బీసీసంక్షేమం, రోడ్డురవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామిని ఎమ్మెల్యే నాగరాజుతో కలిసి ఆయన వీరభద్రస్వామిని సందర్శించారు సామాన్య భక్తులలైన్‌లో వేచిఉండి వీరభద్రస్వామిని ఆలయంలో పూజలు చేశారు. వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు అలనాటి కొండపై సందర్శకులు చేరుకోవడానికి మెట్లమార్గం రహదారికోసం నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. వరంగల్ సీపీ అంబర్‌కిషోర్‌ఝా స్థానికుల ఎడ్ల బండిపై వచ్చి వీరభద్రస్వామిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గం నాయకులతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా కొత్తపెల్లి రథయాత్ర

మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామిని దర్శించుకోవడానికి కొత్తపెల్లి గ్రామ రైతుల రథయాత్ర పది కిలోమీటర్ల మేర సాగింది. కొత్తపల్లి నుండి రోడ్డుపై వెళ్తుండగా ముల్కనూర్, ముత్తారం, హవల్దార్‌పల్లి గ్రామాల ప్రజలు కొబ్బరి కాయలతో స్వాగతం పలికారు. ఎన్నడు లేని విధంగా మొదటి రథం ముత్తారంలో ఉండగా చివరి రథం ముల్కనూర్ బస్టాండ్ వద్ద ఉండటం తో కొంతమేర ట్రాఫిక్ ఇబ్బంది కలిగింది. రథయాత్ర దేవాలయం చుట్టూ ప్రదర్శనలు చేస్తుండగా ఆసక్తికరంగా సందర్శకులు తిలకించారు.

విజేతలకు మాజీ ఎమ్మెల్యే బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-ఆత్మకూరు



మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పాపని రవీందర్ ఆధ్వర్యంలో పాపని లలిత-విశ్వనాథం జ్ఞాపకార్థం గ్రామస్థాయికబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బహుమతి ప్రదానం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై బహుమతి ప్రదానం చేశారు. వాలీబాల్, కబడ్డీక్రీడల్లో ప్రథమబహుమతి రూ.3500, ద్వితీయ బహుమతి రూ.2500, మెమెంటో విజేతలకు అందచేసారు. అనంతరం ధర్మారెడ్డి మాట్లాడుతూ యువతలో ఉన్న క్రీడానైపుణ్యాలను తేవడానికి చదువుతో పాటు క్రీడలు ఎంతో దోహదపడుతాయి. తల్లితండ్రులు కూడా వారి ఇష్టాయిష్టాలను గ్రహించి ప్రోత్సహించాలి. వారిని ఆ రంగంలో నిలదొక్కుకునేలా చూడాలి. యువత అన్ని రంగాల్లోముందుండాలని సూచించారు. మనం ఈ రంగంలో ఉన్న మనకంటూ ఒకగుర్తింపు ఉండేలా చూసుకోవాలని, ఓటమిని గెలుపుకు పునాదిగా మలచుకొని లక్ష్యంవైపు గురిపెట్టాలన్నారు. మీఎదుగుదలలో ఎలాంటి అవసరమున్న నా సహకారం ఉంటుందని యువతకు తెలిపారు. యువత కోసం ఈ టోర్నమెంట్ నిర్వహించిన పాపని రవీందర్‌ను అభినందించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లేతఆకుల సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, కేశవరెడ్డి, ఎండి అంకుష్ , నత్తి సుధాకర్ నాయకులు, కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వెయ్యి గొంతులు-లక్ష డప్పులు మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ నాయకులు చాతల్ల వేణుగోపాల్‌మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పెంబర్తిలో మాదిగ కుల సంఘం అధ్యక్షులు సౌరం సాంబయ్య అధ్యక్షతన మాదిగడప్పు కళాకారులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చాతల్ల వేణుగోపాల్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడిల వర్గీకరణే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ మాదిగ గత 30ఏళ్లగా అలుపెరుగని పోరాటం చేస్తున్నాడన్నారు. వెయ్యి గొంతులు లక్ష డప్పులు మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శనకు ప్రతి మాదిగ, మాదిగ ఉపకులాల బిడ్డలు ఇంటికో డప్పు సంకన ఏసుకొని ఈ మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు కొయ్యడ దేవరాజు, ఇల్లందుల కుమార్, కొయ్యడ సాంబయ్య, సౌరంసుధాకర్, సౌరం ప్రవీణ్, కొయ్యడ రవి, సౌరం బాబు, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన తాడూరి కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబా నికి 50కిలోల బియ్యం, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజ్ కు మార్ అందజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు సందెల, నరేష్, మాజీ వార్డ్ సభ్యులు కడారి సందీప్, సాతూ్రి నరేష్, మిట్టపల్లి దినేష్, కడారి సురేష్, సాతూ్రి సురేష్, జన్ను వంశీ తదితరులు ఉన్నారు.

హసన్‌పర్తి ఇంచార్జీ ఎంపీడీఓగా కర్ణాకర్‌రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి



హసన్ పర్తి ఇన్చార్జ్ ఎంపీడీఓగా కర్ణాకర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్ హసన్‌పర్తి మండల కేంద్రంలోని సంస్కృతివిహార్‌లోని ఈటీసీకి బదిలీపై వెళ్లారు. హసన్‌పర్తి ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న కర్ణాకర్ రెడ్డికి ఎంపీడీఓ గా ఇన్చార్జ్(ఎఫ్ఏసీ)భాద్యతలు అప్పగించారు.

ఎమ్మెల్యేను కలిసిన ఐఎంఏ నూతన అధ్యక్షుడు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని హనుమకొండ జిల్లా ఐఎంఏ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేని కలిసినవారిలో అధ్యక్షులు డాక్టర్ నాగార్జునరెడ్డి, కార్యదర్శి మొహమ్మద్ అజిత్, సభ్యులు శిరీష్ కుమార్, మన్మోహన్‌రాజ్, నరేష్ కుమార్, ప్రసన్న కుమార్ తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ పథకాలపై అర్హులనే లబ్ధిదారులుగా గుర్తించాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా అమలు చేయబోయే ప్రభుత్వ పథ కాల్లో అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని ఎంపీడీఓ ప్రవీణ్ కు మార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యా లయంలో అధికారులకు ఆత్మీయ భరోసా, రైతుభరోసా, కొత్తరేషన్‌కార్డుల జారీ తదితర అంశాల విధివిధానాలపై ఓరియేంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామంలోని సాగుకు యోగ్యమైన భూములగుర్తింపు, ఉపాధిహామీ కూలీల వివరాలు, తెల్లరేషన్‌కార్డులు లేనివారి వివరాలు పకడ్బందిగా సేకరిం చాలని అధికారులకు చూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కర్ణాకర్‌రెడ్డి, డిప్యూ టీ తహసీల్దార్ ఎండీ.రహీం, ఎంఈవో రవీందర్, ఏపీవో విజయలక్ష్మి, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాల అమలుపై ఒకరోజు శిక్షణ

దామెర : రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ క్లస్టర్ స్థాయి అధికారులకు మండల కేంద్రంలోని రైతువేదికలో మండల ప్రత్యేక అధికారి బాల రాజు అధ్యక్షతన బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఈనెల 16 నుండి 20 వరకు ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలకు గ్రా మస్థాయిలో వెరిఫికేషన్ పూర్తిచేసి 21 నుండి 24 వరకు గ్రామసభల్లో ఎంపిక చేసేందుకు అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఏపీవో శారద, ఏవో రాకేష్,ఎంపీ ఓరంగా చారి,పంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యపారిశ్రామిక సహకార సంఘం చైర్మన్‌గా బిక్షపతి

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్‌గా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన గుండెబోయిన బిక్షపతి ఎన్నికయ్యారు. ఈ మేరకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం హనుమకొండ జిల్లా అధికారి నాగరాణి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పారిశ్రామిక సహకార సంఘం పాలకవర్గాన్ని ప్రకటించగా ఉపాధ్యక్షులుగా బయ్య శ్రీనివాస్, కార్యదర్శిగా కుక్కల రఘుపతి డైరెక్టర్లుగా గుండెబోయిన శ్యామ్, గుండెబోయిన కుమార్, భయ్యా కుమారస్వామి, భయ్యా నరేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ బిక్షపతి మాట్లాడుతూ ఆత్మకూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ముదిరాజ్‌లు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన ముదిరాజ్ సంఘం నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

వరుస దొంగతనాలతో ప్రజల బెంబేలు

నవతెలంగాణ-దామెర

పోలీస్‌స్టేషన్ పరిధిలో వరుసదొంగతనాలు జరిగిన సంఘటన మంగళవారం జరిగినది. మండలంలో మంగళవారం తెల్లవారుజామున ఒగ్లులాపూర్‌లోని పసునూటి విజయేందర్ ఇంటికి తాళం వేసి ఊరికివెళ్లగా తాళం పగులగొట్టి ఇంట్లోని రూ.3వేలు దొంగిలించారు.తక్కలపాడు, ముస్తాలపల్లి, దామెర గ్రామాల్లో అదేరోజు తెల్లవారుజామున వరుస దొంగతనాలు జరిగాయి . మండల కేంద్రంలో దుకాణంలోని షట్టర్ తాళం పగలకొట్టి బంగారంతో పాటు కొంత నగదును దొంగిలించినట్లు బాధితులు తెలిపారు. పోలీసులు చోరీ జరిగిన ప్రదేశాల్లో క్లూస్‌టీంతో తనిఖీ నిర్వహించారు.

భక్తజన సంద్రం ఐనవోలు క్షేత్రం







- జాతరకు పోటెత్తిన భక్తజనం
- శివసత్తుల నృత్యాలు.. ఢమరుకనాదాలతో ఆధ్యాత్మిక శోభ
- సంక్రాంతి వేళ హోరెత్తిన జాతర
- మార్మోగిన మల్లన్న నామస్మరణ
- స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు
- వైభవంగా రథోత్సవం, ప్రభబండ్ల ప్రదర్శన
- నేడు స్వామి వారికి సంప్రోక్షణ

నవతెలంగాణ-ఐనవోలు

ఐనవోలు మల్లన్న క్షేత్రం జనసంద్రమై ఉప్పొంగింది. డప్పుల మోతలు, ఢమరుకనాదాలు, భక్తుల జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. శివశక్తుల పూనకాలు.. ఢమరుకనాదాలు.. గజ్జలలాగులు, వీరకోలచప్పుళ్ళు, మంగళ వాయిద్యాలతో అయినవోలు మల్లికార్జున క్షేత్రం దద్దరిల్లింది. బండారిని పులుముకుని భక్తజనమంతా బోనమెత్తింది.. ఈనెల13న ఆరంభమైన స్వామివారి బ్రహ్మోత్సవాలు మకరసంక్రాంతిరోజున స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు, బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు అశేషసంఖ్యలో భక్తజనం ఐనవోలుకు తరలివచ్చారు..

మహిళల పూనకాలతో శ్రీ మల్లికార్జునస్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పడమర వైపున ఉన్న ఎల్లమ్మ దేవాలయంలో బోనాలు సమర్పించారు. సంక్రాంతిరోజున స్వామి దర్శనానికి భక్తులుబారులుతీరారు ఆలయ ప్రాంగణంలో భక్తులు పట్నాలువేసి స్వామివారిని స్తుతించడంతో దేవాలయ ప్రాంగణం శోభాయమానంగా వెలిగింది. "ఐలోని మల్లన్న దండాలో..నన్నేలు నా తండ్రి దండాలు.. గండాలుతీరితే గండదీపం పెడతాం.. కోరికలు నెరవేరితే కోడెలనుకడతాం.. పంటలు పండితే పట్నాలు వేస్తాం...పిల్లాజెల్లా సల్లంగా చూడాలిస్వామి".. అంటూ మల్లికార్జునస్వామి జాతరలో శివసత్తులు.. భక్తి పారవశ్యపు పూనకాలతో ఊగిపోయారు. ఇక జాతరలో అత్యంత ప్రధానఘట్టంగా చెప్పుకునే ప్రభ బండ్ల ప్రదర్శన మంగళవారం రాత్రి అట్టహాసంగా సాగింది. స్వామివారిని దర్శించి మొక్కులు చెల్లించారు. బోనాలు చేసి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఒగ్గు పూజారులు పట్నాలు వేసి మల్లన్నను స్తుతించారు. బోనాలపై దీపాలు వెలిగించి శివతాండవం చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలుచేశారు. జాతర సందర్భంగా తరతరాలుగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలు గుబాలించాయి. ఆలయప్రాంగణం విద్యుత్ హైమాస్, ఎల్ఈడి కాంతులతో విరాజిల్లింది. ఉమ్మడి ఓరుగల్లు జిల్లా నుండే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఇద్దరు సతులు గొల్ల కేతమ్మ, బలిజ మేడలమ్మ సమేతుడైన శ్రీ మల్లికార్జునస్వామికి వెండి కిరీటం, కవచం, సుగంధాలు వెదజల్లే పుష్పమాలలతో దేదీప్యమానంగా ముస్తాబు చేశారు. ఒగ్గుపూజారుల మేలుకొలుపు పూజలు, వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారికి విశిష్ట పూజలను నిర్వహించారు. జాతర మహోత్సవాల్లో పాల్గొనే అశేష భక్తజనులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ ఉత్సవకమిటీచైర్మన్ ఈవో, పాలకమండలి ప్రతినిధులు తగు సౌకర్యాలను కల్పించి పర్యవేక్షించారు.

భక్తుల రక్షణకు పోలీసు అధికారుల నేతత్వంలో వందలాది పోలీసులు అయినవోలు జాతరలో విశేష సేవలందించారు. కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. అలాగే విద్యుత్తు, వైద్యం, రెవెన్యూ రక్షిత మంచినీటి, పంచాయతీ రాజ్‌వంటి వివిధశాఖల అధికారులు, ఉద్యోగ సిబ్బంది జాతరకు విచ్చేసిన భక్తులకు వివిధ రూపాల్లో సేవలు అందించారు.

వైభవంగా సాగుతున్న మహోత్సవాలు ....

ఐనవోలు మల్లన్న జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళ వాయిద్యాల నడుమ మహిళలు బోనాలు ఎత్తుకొని భక్తి పారవశ్య పూనకాలతోనృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఆలయ ప్రాంగణంలో బోనాలు వండి రేణుక ఎల్లమ్మకు నైవేద్యం సమర్పించారు. సంతానం కోసం స్నానాలు చేసి తడి దుస్తులతో స్వామివారి ఆలయం వెనుక ఒడిపట్టి పొర్లుదండాలు పెట్టడం, కొబ్బరి కాయ బంధనం చేసే దృశ్యాలు కనిపించాయి. కోరికలు తీరిన భక్తజనులు కోడెను కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఒగ్గు పూజారులతో పట్నాలు వేయించారు.

ఒగ్గు పూజారుల ప్రత్యేకత .....

మల్లన్న జాతర ఉత్సవాలు ఒగ్గు పూజారులకు ప్రత్యేకంగా స్థానం ఉంది. మల్లికార్జునస్వామి కళ్యాణాన్ని ఒగ్గు పూజారులే నిర్వహిస్తారు. స్వామివారికి పట్నం వేసి కళ్యాణం నిర్వహించడం వారు హక్కుగా పొందారు. ఒగ్గు వాద్యం మెడలో రగ్గు, నుదుటనబండారం (పసుపు) కుడి చేతికి గవ్వల దర్శనం ధరించి ఉంటాడు.

ప్రత్యేక ఆకర్షణగా రథోత్సవం ప్రభ బండ్ల ప్రదర్శన ....

స్వామివారి బ్రహ్మోత్సవాల్లో రథోత్సవం, ప్రభ బండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చుట్టు పక్కల గ్రామాల రైతులు ఎడ్లను ముస్తాబు చేసి, బండిని అందంగా అలంకరించుకుని విద్యుత్ దీపాల తో జాతరకు వచ్చాయి. జాతరలో మరో ఘట్టం షిండే రథం ఊరేగింపు ప్రదర్శన. వంశ పారంపర్యంగా మార్నేని వంశస్తుల ఇంటి నుంచి ఈరథం వచ్చిన తర్వాతే గ్రామస్తుల బండ్లు ఆలయం చుట్టూ తిరుగుతాయి. ఇది తరతరాలుగా ఆచారంగా వస్తుంది. షిండే రథాన్ని టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు ప్రారంభించారు. రథం, ప్రభబండ్ల ముందుభాగాన భక్తులు నృత్యాలు, భజన కీర్తనలు, మల్లన్న నామస్మరణలు మధ్య ఆలయం చుట్టూ తిరిగాయి. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టారు.





మకర సంక్రాంతి పూజలు ....

మకర సంక్రాంతి పురస్కరించుకుని మంగళవారం ఆలయంలో స్వామివారికి ప్రధాన అర్చకులు, పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల నేతృత్వంలో ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, విఘ్నేశ్వర పూజ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అర్చనలు మంత్ర పుష్పం వంటి విశిష్ట పూజలు నిర్వహించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం జనవరి 16, 2024

మూఢనమ్మకాలపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-మహాదేవపూర్



మూఢనమ్మకాలపై పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేయాలను కోరుతూ బుధవారం సైకాలజిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బట్టి దేవేందర్ యాదవ్ మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్కు వినతిపత్రం అందించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని రాపల్లి కోట గ్రామంలో రోజురోజుకు పెరుగుతున్న మూఢనమ్మకాలతో ప్రజలు అభద్రతా భావం ఏర్పడి మంత్రాలు చేతబడులు భూత రోగాలు జరుగుతున్నయంటూ కక్షలు పెంచుకుంటున్నారని తెలిపారు. దానితో దాడులు హత్యలు జరిగే అవకాశం ఉందని, దీన్ని దష్టిలో పెట్టుకొని పోలీస్ కళాబందం చే మూఢనమ్మకాలు వాటికి సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించి ప్రజల్లో నెలకొన్న అభద్రత భావాన్ని దూరం చేయాలని కోరినట్లు తెలిపారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-వాజేడు



సంక్రాతి పండుగ పురస్కరించుకొని కనుమ నాడు వాజేడు మండలం గుడిసెల కేంద్రం లో ఐద్వా వాజేడు మండల కమిటీ, తెలం గాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రధమ, ధ్వతీయ, తతీయ స్థానాలలో నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బచ్చల సౌమ్య, మండల అధ్యక్షురాలు పుల్లారి యశోద,తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు కుర్సం శాంత కుమారి,తదితరులు పాల్గొన్నారు.



శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు దోహం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

జూనియర్ గెట్ టుగెదర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

శారీరక మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో సీనియర్, జూనియర్ గెట్‌టు గెదర్-2025 క్రికెట్ టోర్నమెంట్‌ను ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వయంగా బ్యాట్ పట్టి మ్యాచ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతగానో దోహద పడతాయని, యువత క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు. భూపాలపల్లి జిల్లాలో క్రీడా సదుపాయాలను మరింత అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం క్రీడాకారులు ఎమ్మెల్యేని బొకే శాలువాతో సన్మానం చేశారు. ఈ టోర్నమెంట్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంబాల శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, సంజీవ రావు, కటకం జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

ముక్తేశ్వర దేవాలయాభివృద్ధికి సహకరించండి

రామగిరికోటను టూరిజం హబ్ గా మార్చండి..

కేంద్ర మంత్రి గజేంద్రసింగ్‌కు మంత్రి శ్రీధర్‌బాబు విజ్ఞప్తి

నవతెలంగాణ-మహదేవపూర్



'కాళేశ్వరం, మంథని, రామగిరి'ని ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటక సర్క్యూట్‌గా గుర్తించి అభివృద్ధి చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షేకా వత్‌ను రాష్ట్ర ఐటీ, పరి శ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు బుధవారం ఆయనను కలిసి మంథని నియోజకవర్గ పరిధి లోని కాళేశ్వర ముక్తేశ్వర దేవా లయం, రామగిరి కోటను టూ రిజం హబ్‌గా అభివృద్ధి చేసేందు కు చొరవ చూపాలని వినతిపత్రం అంద జేశారు. 'దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో గోదావరి నది ఒడ్డున వెలిసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయానికి వేయ్యేళ్లకుపైగా చరిత్ర ఉంది. దేశంలో ఎక్కడా కనిపించని విధంగా గర్భ గుడిలో రెండు శివలింగాలు పూజలందు కుంటున్నాయి. 2027లోనూ గోదావరి పుష్కరాలు జరగనున్నాయని, కోటి మందికి పైగా వచ్చే అవకాశముంది. సోమ్‌నాథ్, కేదార్ నాథ్, మహాకాళేశ్వర్, అయోధ్య, కాశీల మాదిరిగా ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ ఆలయాన్ని కూడా ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక, ఎకో టూరిజం హబ్‌గా అభివద్ధి చేయొచ్చు. ఇప్పటికే ఇందుకు సంబంధించి సమగ్ర ప్రణాళికను రూపొందించాం. దీని అమలుకు కేంద్రం సహకరించాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు. స్వదేశీ దర్శన్ 2.0 లేదా ఇతర పథకాల కింద ఈ కోటను మెగా టూరిజం హబ్‌గా అభివద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలి' అని కోరారు.



బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా కార్మికులు పని చేయాలి

త్వరలో కొండంపల్లి గ్రామాన్ని తరలిస్తాం

సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని ఓసి త్రీ ప్రాజెక్టులో బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా కార్మికుల పని చేయాలని భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఓసి త్రీ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను బాధ్యతలు చేపట్టినప్పటినుండి పలు సమస్య పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలన్నారు ఓసి త్రీకి కావలసిన భూమి తీసుకుంటున్నామన్నారు. త్వరలో కొండంపల్లి గ్రామాన్ని తరలించి పునరావాస ప్యాకేజీ అందించనున్నట్లు తెలిపారు. ఆ ఏర్పాట్లు దగ్గర పడ్డాయన్నారు. సింగరేణి పరిసర ప్రాంత గ్రామాల నిరుద్యోగ యువతీ యువకులకు పలు రకాల శిక్షణ ఇస్తామన్నారు. పలు గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఓసి త్రీలో ఉన్న సమస్యలు పరిష్కారానికి కషి చేస్తామన్నారు. ఓసి త్రీలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చి వచ్చి పనిచేస్తున్న వారిని గుర్తించి లోకల్ వాళ్లను పెట్టుకుంటామని హామీ ఇచ్చారు. త్వరలో గుర్రంపేట ఎస్సీ కాలనీ. తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఓసి త్రీలో ప్రమాదవశాత్తు మృతి చెందిన అన్వర్ కుటుంబానికి రూ.35లక్షలు అందించమన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ మారుతి, ఏరియా ఇంజనీర్ రామకృష్ణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ బిక్షమయ్య, వెల్ఫేర్ ఆఫీసర్లు సాయికృష్ణ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన పుట్ట సంపత్ (52) గీతకార్మికుడు మంగళవారం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. సంపత్ సంక్రాంతి పండగ రోజు సాయంత్రం తాటి చెట్టు ఎక్కాడు. కాలుకు ఉన్న గుయ్యి జారడంతో తీవ్ర గాయాలయ్యాయి.అతన్ని భూపాలపల్లిలోని వంద పడకల ఆసుపత్రి తరలించారు. గాయపడ్డ గీతా కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు మాదాసు రవి, మాజీ అధ్యక్షులు మార్క కుమార్‌గౌడ్, మామిండ్ల వెంకటేశ్వర్లుగౌడ్, ఆరెల్లి శంకర్‌గౌడ్, మార్క కొమురయ్యగౌడ్, గౌడ సంఘం కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.

యువకుల్లో నైపుణ్యాన్ని వెలికితీయడం అభినందనీయం

కాంగ్రెస్ జిల్లా యూత్ కార్యదర్శి నేపాల్‌రావు, కోశాధికారి అన్వేష్

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడోత్సవాలు

నవతెలంగాణ-ములుగు



భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడోత్సవాలు విజయవంతం కావడం జరిగిందని జిల్లా కార్యదర్శులు రత్నం. ప్రవీణ్ టీవీల్ రవిలు తెలిపారు. అనంతరం రెండు రోజులపాటు గ్రామీణ యువతలో ఉన్న క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలు జిల్లా వ్యాప్తంగా 15 టీములు హాజరై విజయవంతంగా ముగించడం జరిగిందని ఈ విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ జిల్లా యూత్ కార్యదర్శి నేపాల్ రావు, కోశాధికారి అన్వేష్ హాజరై మాట్లాడుతూ యువకుల్లో నైపుణ్యాన్ని వెలికితీయడం కోసం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ చేస్తున్న కషిని అభినందిస్తున్నానని అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఉన్న యువకులు కూడా పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ స్నేహపూర్వకమైన వాతావరణంలో పోటీ పడాలని ఈ పోటీల్లో గెలుపు ఓటములు సహజమని ఈరోజు ఓటమి రేపు గెలుపుకు నాంది పలుకుతుందని అన్నారు. యువకుల నైపుణ్యాన్ని తీయడం కోసం వారికి సహాయ సహకారాలు అందించడం కోసం యువజన కాంగ్రెస్ నాయకత్వం ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఈ సంక్రాంతి క్రీడల్లో గెలుపొందిన టీములకు మొదటి బహుమతి విజేత తాడువాయి జట్టుకు బహుమతిగా 10 వేల రూపాయలు అదేవిధంగా రెండవ విజేత జీవంతరావుపల్ల జట్టుకు 5000 అందించడం సంతోషంగా ఉందని తెలియజేశారు భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడలకు బహుమతులు ప్రధానం చేయడానికి కాంగ్రెస్ యువజన నాయకత్వంగా మేము ఎప్పుడు ముందుంటామని తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామర కిరణ్ డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి సద్దాం హుస్సేన్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కలవల రవీందర్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాదు రాకేష్ మోరే.లక్ష్మణ్ డివైఎఫ్ఐ టౌన్ నాయకులు చంటితో పాటు పదిమంది ముఖ్య నాయకత్వం పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26వ తేది నుండి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి సమావేశపు హాలులో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు లబ్ధిదారుల ఎంపికలో క్షేత్రస్థాయి విచారణ, గ్రామసభలు నిర్వహణపై రెవెన్యూ, పంచాయతి రాజ్, వ్యవసాయ, డిఆర్డీఓ, పౌర సరఫరాలు, గృహ నిర్మాణం, మండల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విచారణ, గ్రామసభలు నిర్వహణకు వ్యవసాయ, రెవెన్యూ, డిఆర్డీఏ, పంచాయతి రాజ్ శాఖల అధికారులతో టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ సభలు నిర్వహించి, లబ్ధిదారుల తుది జాబితా ఖరారు చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో 16 నుండి 20వ తేదీవరకు క్షేత్రస్థాయి విచారణ, 21-24 వరకు గ్రామసభలు నిర్వహించే విధంగా షెడ్యూల్ తయారు చేసినట్లు సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయి విచారణ, గ్రామసభలు నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ నెల 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న క్షేత్రస్థాయి సర్వేలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా సర్వే ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. 21వ తేది నుంచి 24వ తేది వరకు నిర్వహించే గ్రామ సభలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులను రిజిస్టర్ లో నమోదు చేయాలని అలాగే కంట్రోల్ రూములను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని పేర్కొన్నారు. సర్వే గ్రామ సభలు నిర్వహణపై ఒక రోజు ముందుగానే టామ్ టామ్ చేపించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు 6 వేలు చొప్పున రెండు విడతలుగా 12 వేలు అందించడానికి భూ భారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలన్న ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వ్యవసాయానికి అనువుగా లేని ఇళ్లు లేదా కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్, లే అవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనువుగా లేని భూములను తొలగించాలని సూచించారు. ఈ నెల 16వ తేదీ నుంచి గ్రామసభలు నిర్వహణకు వ్యవసాయ, రెవెన్యూ, సర్వేయర్లతో టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను ధృవీకరించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి 6 వేలు చొప్పున రెండు విడతలుగా 12 వేలు నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రస్థాయి నుండి వచ్చిన జాబితా ఆధారంగా లబ్ధిదారులను గుర్తించాల్సి ఉంటుందని తెలిపారు. ఉపాధి హామీ జాబ్ కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

వైభవంగా హేమాచలుడి వరపూజ

భారీగా తరలివచ్చిన సందర్శకులు

మంగపేట పోలీసుల భారీ బందోబస్తు

నవతెలంగాణ-మంగపేట



రెండో యాదగిరిగుట్టగా ప్రసిద్ధి చెందిన మండలంలో శ్రీ హేమాచల క్షేత్ర లక్ష్మీ నరసింహస్వామి చెంచు లక్ష్మీ అమ్మవార్ల వరపూజ నిశ్చయ తాంబూల స్వీకరణ కార్యక్రమం భారీగా తరలి వచ్చిన సందర్శకుల సందోహం మధ్య మంగళవారం రాత్రి మండలంలోని మల్లూరు గ్రామంలోని రామాలయం సమీపంలో గల సంక్రాంతి మండపం వద్ద వైభవోపేతంగా జరిగింది. అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం మకర సంక్రాంతి పర్వదినాన్ని పురష్కరించుకుని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లకు సోమవారం రాత్రి 8గంటల నుండి అర్ధరాత్రి 11గంటల వరకు ప్రవరా పూజా కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఉదయం శ్రీ హేమాచల లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో స్వామి వారికి సుప్రభాత సేవ, తిల తైలాభిషేకం, సహస్రనామార్చనలు నిర్వహించి, స్వామి వారికి మహాభోగ కైంకర్యాదులను నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు ఆలయ సమీపంలోని చింతామణి జలపాతం నీటితో అభిషేక కార్యక్రమం నిర్వహించి, పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పల్లకి పై మంగళ వాయిద్యాలతో మల్లూరు గ్రామంలోకి తీసుకు వచ్చారు. భక్తులు దర్శించుకునేందుకు వీలుగా ఉత్సవ విగ్రహాలను మల్లూరు గ్రామంలోని రామాలయం సమీపంలోని సంక్రాంతి మండపంపై ఉంచి ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్య నారాయణ పర్యవేక్షణలో వరపూజ కార్యక్రమ నిర్వాహక పూజారులు, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు అమరవాది మురళీకష్ణమాచార్యులు, వారి బృందం, శ్రీహేమాచల లక్ష్మీ నసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కామల రాజశేఖరశర్మ, అర్చకులు కారంపూడి పవనకుమారా చార్యులు, యేడునూతల ఈశ్వర చందుశర్మ, ముక్కామల వేంకటనారాయణ శర్మ తదితరులు రాత్రి 7.30 గంటల నుండి 8.30 గంటల వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 8.30 గంటల నుండి 12 గంటల మధ్యలో సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే మకర సంక్రమణం, ఉత్తరాయణ పుణ్యకాలంలో స్వామి వారికి, అమ్మవార్లకు పెళ్లిచూపులు నిశ్చయ తాంబూలాలు స్వీకరణ వరపూజ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వ హించి, స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవ సుముహూర్తం 2025 మే 12వ తేదిగా నిర్ణయించారు. అనంతరం తెల్లవారు జామున మల్లూరు గ్రామంలోని పలు వీధులలో స్వామి వారి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. చెంచు లక్ష్మి అమ్మవారిని తమ ఆడబిడ్డగా భావించి, ఆరాధించే మండలంలోని చుంచుపల్లి గ్రామంలోని ఆదివాసీ గిరిజనులు ఆనవాయితీగా చెంచులక్ష్మి అమ్మవారితో పాటు ఆదిలక్ష్మి అమ్మవారికి కూడా పసుపు కుంకుమ, చీర, జాకెట్, గాజులు, రాస గుమ్మడి కాయలను సమర్పించి కొబ్బరికా యలు కొట్టారు. మంగళవారం రాత్రి నిర్వహించిన స్వామి వారి నిశ్చితార్థం కార్యక్రమానికి జిల్లా నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున యాత్రికులు తరలిరావడంతో మల్లూరు గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

సీఐ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు

లక్ష్మీనరసింహస్వామి వరపూజ సందర్భంగా సంక్రాంతి మండపం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై టివిఆర్ సూరి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలోని పలు గ్రామాల నుండి సందర్శకులు వేలాదిగా తరలిరావడంతో వారి రద్దీని క్రమబద్ధీకరించి ఎలాంటి గొడవలు జరగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. గతంలో వరపూజ సందర్భంగా గొడవలు జరిగి వరపూజకు వచ్చిన సందర్శకులు ఇబ్బందులు పడ్డ ఘటనలు ఉన్న నేపథ్యంలో అలాంటి సంఘటనలు పునారావతం కాకుండా పోలీసులు చక్కటి బందోబస్తును నిర్వహించడం పట్ల ఆలయ సిబ్బంది, మల్లూరు గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణాభివద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కుమారుడు ధనసరి సూర్య ఆలయ సిబ్బంది న్యాతాని సీతారాములు, శివరాజు శేషు, గోనె లక్ష్మీనారాయణ, జి.గణేష్, ఎన్.నవీన్, ఇ.నాగార్జున్, జి. మహేష్, అజయ్, పుల్లయ్య, నరేష్, రమేష్, నర్సింగ రావు, హేమాచల లక్ష్మి నరసింహ స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు చిట్యాల పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-మంగపేట

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన బుధవారం మండల కేంద్రంలోని సంద్రొని ఒర్రే ప్రాంతంలో వెలుగు చూసింది. సంఘన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన చెట్టే నాగమ్మ (75) అనే ఒంటరి వృద్ధురాలు మంగపేటలోని వద్ధాశ్రమంలో అడపాదడపా ఉంటూ పోషణ పొందేది. భర్త పిల్లలు లేని నాగమ్మ వృద్ధాప్యంలో ఒంటరితనంతో బాధపడుతూ మంగళవారం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన కొందరు మంగపేట కోమటిపల్లి గ్రామాల మధ్య గల సంద్రోని ఒర్రె సమీపంలో ఓ వృద్ధురాలు ఉరి వేసుకుని మృతి చెందిందని పోలీసులకు తెలపడంతో పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి విచారించగా మృతి చెందింది చిట్టి నాగమ్మ అని తెలిసింది. కాగా నాగమ్మ బంధువు కోడెం తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు ఎస్సై టివిఆర్ సూరి తెలిపారు.



ఘనంగా సంక్రాంతి కనుమ వేడుకలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల వ్యాప్తంగా సంక్రాంతి, కనుము పండగ వేడుకలను మండల ప్రజలు మంగల బుధవారాల్లో రెండు రోజులపాటు ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి రోజు మహిళలు పోటీలు పడి ముంగిళ్ళలో రంగురంగుల ముగ్గులను వేసి అలరించారు. పలు గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన యువతులకు బహుమతి ప్రదానం చేశారు. మండల కేంద్రంలో వాలీబాల్ పోటీలను నిర్వహించి యువకులకు నూతన ఉత్సాహాన్ని కలిగించారు. పిల్లలు గాలిపతంగులను మైదాన ప్రాంతాల్లో ముమ్మరంగా ఎగురవేశారు. పోటీలు పడి మరి పతంగులను ఎగురవేయడం ప్రతి గ్రామం పొలిమేరలో కనిపించింది. అదే విధంగా ఎప్పటినుంచో తమ నైపుణ్యంతో పెంచిన కోళ్లను కొందరు విక్రయించుకోగా మరికొందరు చాటుమాటుగా పందాలు వేశారు. కనుమ పండుగ రోజు మహిళలు గోమాతలను పూజించి వాటికి నైవేద్యాన్ని ఆహారంగా అందించారు. రాజకీయ నాయకులు పలు వర్తక సంఘాల వారు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ బ్యానర్లను ఫ్లెక్సీలను గ్రామ సెంటర్లలో వెలిసే విధంగా ఏర్పాట్లు చేసుకునీ శుభాకాంక్షలు తెలిపారు.



తాడ్వాయి మండల స్పెషల్ ఆఫీసర్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-తాడ్వాయి


ములుగు జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) ఒంటేరు దేవరాజ్ మండల ప్రత్యేక అధికారిగా నియమితులైనందుకు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంత్రి ఆదేశాల మేరకు ఆయనకు బొకే అందించి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మండల అభివద్ధికి సహకరించి, కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్, పిఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్‌లు బెజ్జూరి శ్రీనివాస్, మంకిడి నరసింహ స్వామి, ముజఫర్, మాజీ ఎంపిటిసి ఇర్సవడ్ల నారాయణ, సింగిల్ విండో డైరెక్టర్ లు మల్లయ్య, యానాల సిద్దిరెడ్డి, లింగచారి, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్, మండల నాయకులు సీనియర్ పులి రవి గౌడ్, పురుషోత్తం నారాయణ, పాక రాజేందర్, కోటే నరసింహులు, శ్రీనివాస్ వేణుగోపాల్‌రెడ్డి, సునావత్ శ్రీను, బండారి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



పుట్ట మల్లన్న బ్రహ్మోత్సవాలకు హాజరైన దనసరి సూర్య, బానోతు రవించదర్

నవతెలంగాణ-ములుగు

మండలంలోని జగ్గనపేట గ్రామంలో జరుగుతున్న శ్రీ పుట్ట మల్లన్న బ్రహ్మోత్సవాల్లో రాష్ట్ర మంత్రి సీతక్క తనయుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య,ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని దేవుణ్ణి కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం సుమన్‌రెడ్డి,యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్ ,ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్,కిసాన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నూనెటి శ్యామ్,యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నేపాల్ రావు,కోశాధికారి అన్వేష్, ,మాజి సర్పంచ్ సాంబయ్య పాల్గొన్నారు.



ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలి

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

ములుగు ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్‌రావు

నవతెలంగాణ -ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి క్రాస్ రోడ్డు దగ్గర రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం ములుగు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు రోడ్డు భద్రతా నియమాల గురించి అవగాహన కల్పించారు.హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను వివరించి హెల్మెట్ లేని వాహన దారులతో హెల్మెట్ కోనిపించారు.నెంబర్ ప్లేట్ ఆవశ్యకత వివరరించి నెంబర్ ప్లేట్ కలిగి లేని 8 బైక్‌ల ను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు. రాంగ్ రూట్, ట్రిపుల్ రైడింగ్, సరైన ధ్రువ పాత్రలు లేని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారికి జరిమానాలు విధించారు. ములుగు ప్రజలను రోడ్డు భద్రతా నియమాలను పాటించి, వాహన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో సహకరించాలని ఎస్సైలు కోరారు.ఈ సందర్భంగా బండారుపల్లి క్రాస్ రోడ్డు దగ్గర రాంగ్ సైడ్‌లో వచ్చే వాహనదారులను అలా రావద్దని సూచిస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు లక్ష్మారెడ్డి, రామకష్ణ, పిఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ

4

జనగామ

గురువారం | జనవరి 16, 2025 | www.navatelangana.com

ఎల్లవ్వను దర్శించుకున్న మాజీ మంత్రి



నవతెలంగాణ-పాలకుర్తి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం ఆలేటి ఎల్లవ్వను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని బమ్మెర శివారులో గల ఆలేటి ఎల్లవ్వ జాతరసందర్భంగా ఆలేటిఎల్లవ్వను దర్శించుకునేందుకు పాల్గొన్న దయాకర్ రావును కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ఆలేటి ఎల్లవ్వ ఆలయానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. ఆలయ అభివృద్ధితోపాటు ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణం చేయించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, నాయకులు దొంతమల్ల గణేష్, జోగు గోపి, కమ్మగాని వెంకటేష్, కర్ణాకర్‌లు పాల్గొన్నారు.

దుబ్బతండాయూత్ అధ్యక్షునిగా అశోక్‌నాయక్



నవతెలంగాణ-పాలకుర్తి

దుబ్బతండా యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా గుగులోతు అశోక్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండలంలోని దుబ్బ తండా యూత్ అసోసియేషన్ కమిటీని గిరిజన యువకులు ఏర్పాటు చేసుకున్నారు. యూత్ ఉపాధ్యక్షునిగా గుగులోతు శ్రీనునాయక్, కార్యదర్శిగా గుగులోతుసోమన్న, సహాయ కార్యదర్శిగా గుగులోతు యాకన్న, కోశాధికారిగా గుగులోతు విజయ్, సలహాదారుగా గుగులోతు యాకన్న తో పటు కమిటీ సభ్యులుగా గుగులోతు యుగంధర్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ నాయక్ మాట్లాడుతూ దుబ్బ తండా నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటయిందని తెలిపారు. తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునేందుకు యూత్ అసోసియేషన్ ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. పార్టీలకతీతంగా, రాజకీయాలకు అతీతంగా తండాను అభిద్ధి చేసుకోవడమే లక్ష్యమన్నారు. తండాఅభివృద్ధికి తండావాసులతో పాటు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని సూచించారు.

రాబోవు స్థానికసంస్థల ఎన్నికల్లో సర్పంచ్, వార్డుసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమే యూత్ అసోసియేషన్ లక్ష్యం అన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం వడ్డీచర్ల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా అంగరంగా వైభావంగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు ఉత్సవాల కార్యక్రమానికి మంగళవారం ముఖ్యఅతిథిగా విచ్చేసి జిల్లా కాంగ్రెస్ నాయకులు " పోరెడ్డి మల్లారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో లింగాల గణపురం మండలం పార్టీ అధ్యక్షులు, జనగామ మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ కొల్లూరి శివ కుమార్,సాంస్కృతిక సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ నర్సయ్య , గ్రామ శాఖ అధ్యక్షులు కోతి రాములు , మాజీ సర్పంచ్ కడారి కృష్ణ , గండి మంగమ్మ యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ చిటికల వెంకటేష్, మండల యూత్ అధ్యక్షులు ఎండీ.అబ్బాస్, దేవస్థాన డైరెక్టర్ పసుమూరు ఉపేందర్, కానుగంటి సందీప్, దూసరి సోమనర్సయ్య, రేగు శ్రీను, బీమా రాజు, గుగ్గిళ్ల శ్రీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

21 నుండి టీజీబీలో నెఫ్ట్ సేవలు ప్రారంభం

- టీజీబి మేనేజర్ సమీర్ కుమార్

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి టిజిబి బ్రాంచ్‌లో ఈ నెల 21 నుండి నెఫ్ట్ సేవలు పునర్ ప్రారంభమవుతాయని టిజిబి మేనేజర్ సమీర్‌కుమార్ తెలిపారు. బుధవారం మేనేజర్ మాట్లాడుతూ ఒకే రాష్ట్రం ఒకేబ్యాంకు పేరుతో కేంద్ర ఆర్థిక సేవల శాఖ ఆదేశాలు జారీ చేయడంతో ఏపీజీవీ స్థానంలో టీజీబీని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈనెల ఒకటి నుండి టీజీబి సేవలు బ్యాంకు ఖాతాదారులకు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. టిజిబి బ్రాంచ్‌లకు ఆర్బిఐ కొత్తఐఎఫ్ఎస్సి కోడ్‌లను ఏర్పాటు చేసిందని, ఐఎఫ్ఎస్సి కోడ్ లను బ్యాంకులకు అనుసంధాన చేసేంతవరకు నెఫ్ట్ సేవలు పనిచేయవని తెలిపారు. ఈనెల 21 నుండి నెఫ్ట్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

టిజిబి బ్యాంకు నుండి ఇతర బ్యాంకులకు తమ ఖాతాల నుండి డబ్బులు ట్రాన్స్ఫర్ చేసుకునే ఖాతాదారులు ఐఎంపిఎస్, ఆర్‌టిజిఎస్‌ల ద్వారా తమ డబ్బులను ట్రాన్స్ఫర్ చేసుకోవాలని సూచించారు. పాలకుర్తి బ్రాంచ్ కు ఆర్బిఐ నూతనంగా ఐఎఫ్ఎస్సికోడ్, టిజిఆర్‌బి 0005133 కేటాయించిందని, ఖాతాదారులు గమనించాలని తెలిపారు.

ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పతంగుల పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సంక్రాంతి పర్వదిన సందర్భంగా ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షుడు పెండ్లి ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో న్యూ శాయంపేట డివిజన్లోని ఇందిరమ్మ కాలనీలో మహిళలు వయోజనులు విద్యార్థులు మరి కుటుంబాల మధ్యన ఈ పండుగ అభినందనలు తెలియజేయడమైనది పండుగ సంబరాలను సంక్రాంతి ప్రశాంతంగా పతంగులను పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది. సంక్రాంతి పండగ కూడా ప్రశాంతంగా జరుపుకోవాలి తెలిపారు.

అయ్యప్ప ఆలయ అభివృద్ధికి కృషి : ఈగ

నవతెలంగాణ-వర్ధన్నపేట

మకరసంక్రాంతి పర్వదినం రోజున ఇల్లంద రాజరాజేశ్వర ఆలయ ఆవరణలో ఉన్న అయ్యప్ప దేవాలయంలో అఖండ దివ్యజ్యోతిదర్శనం కోసం భక్తులసౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లుచేసి అలంకరించారు.సంక్రాం తి పర్వదినం రోజున అయ్యప్ప స్వాములు నిర్వాహకులు కలిసి 18 మెట్లకు ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు పూజలు నిర్వహించారు. 18 మెట్ల పై వెలిగించే దివ్య జ్యోతుల వెలుగులో అఖండ జ్యోతి దర్శనం భాగ్యం కలగాలని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమానికి గుడిలోని 18 మెట్లకు గ్రానైట్ తను సొంతంగా వేయిస్తానని జాతీయ పద్మశాలి సంఘం పూర్వపు అధ్యక్షులు ఈగ మల్లేశం ముందుకు రావడంతో భక్తులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల చేయూత అభినందనీయం

- మండల విద్యాశాఖ అధికారి నర్సయ్య

నవతెలంగాణ-పాలకుర్తి



పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం అభినందనీయమని ఎంఈవో పోతుగంటి నర్సయ్య అన్నారు. మండలంలోని చెన్నూరు ఉన్నతపాఠశాలలో 1999-2000లో పదవ తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని బుధవారం పాఠశాలలో అపూర్వంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్కురి రమేష్ అధ్యక్షతన జరిగిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో విద్యాశాఖ అధికారి నర్సయ్య మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం పూర్వ విద్యార్థుల కలయికకు స్ఫూర్తిదాయకమన్నారు. విద్య బుద్ధులు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించి మెమొంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ మాజీ చైర్మన్ తాళ్లపల్లి ఉప్పలయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చింతకాయల శోభ, పూర్వ విద్యార్థులు నోముల శ్రీనివాస్, పుస్కూరి మధుకర్, తాళ్లపెల్లి రమేష్, అనిల్ కుమార్, అశోక్, కోటమర్తి రమేష్, భాగ్యలక్ష్మి, నాగలక్ష్మి, కవిత, రేవతి, కోమలత, రేణుక, ఉమారాణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

జనసంద్రంగా ఆలేటి ఎల్లవ్వ జాతర







- బోనమెత్తిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- బోనాలతో ఘనంగా స్వాగతం పలికిన మహిళలు
- శివసత్తులు, డోలు వాయిద్యాలు, డప్పు చప్పుళ్లతో మార్మోగిన ఆలేటి ఎల్లవ్వ ప్రాంగణం
- ఆలయ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

కొలిచే భక్తుల కోర్కెలు తీర్చే ఆలేటి ఎల్లవ్వ జాతర జనసంద్రంగా మారింది. మండలంలోని బమ్మెర గ్రామ శివారులో గల ఆలేటి ఎల్లవ్వ జాతర బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. జాతరకు వేలాదిమంది భక్తులు పోటెత్తారు. డోలు వాయిద్యాలు, డబ్బుచప్పుళ్లతో మహిళలు బోనం ఎత్తుకొని పూనకాలతో ఎల్లవ్వను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ సందర్శనకు వచ్చిన భక్తులు మేకపోతులను, కోళ్లను బలిచ్చారు. తాటిచెట్టు వద్ద సంతానం కోసం మహిళలు పొర్లుదండాలతో వరంపట్టారు. మళ్లొచ్చే ఏడాది వరకు సల్లంగా చూసి దీవించు ఎల్లవ్వతల్లి అని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తుల పూనకాలతో, డోలు వాయిద్యాలతో, డప్పుచప్పుళ్లతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విరెడ్డిని మహిళలు బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. మహిళలతో కలిసి ఎమ్మెల్యే బోనమెత్తారు.

బోనమెత్తిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

ఆలేటి ఎల్లవ్వ ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తానని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని బొమ్మెర గ్రామ శివారులో గల ఆలేటి ఎల్లవ్వ ఆలయం వద్ద బుధవారం మహిళలతో కలిసి బోనమెత్తిన మామిడాల యశస్విని రెడ్డి ఎల్లవ్వ ఆలయంలో తొర్రూర్ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, పాలకుర్తి మార్కెట్ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్ లతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ ఆలేటి ఎల్లవ్వ ఆలయానికి విద్యుత్ సమస్య పరిష్కరించాలని నిర్వాహకులు కోరడంతో 20 ఏళ్ల విద్యుత్ సమస్యను పరిష్కరించి 25 కే.వి ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. బమ్మెర నుండి ఆలేటి ఎల్లవ్వ ఆలయం వరకు బీటీ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. అయ్యంగార్ పల్లి నుండి ఆలేటి ఎల్లవ్వ వరకు వెళ్లే రోడ్డు మార్గంలో రోడ్డు మధ్యలోనే భావి ఉందని బావిని పూడ్చి రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. ఆలయానికి స్థలాన్ని కొనుగోలు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల, తొర్రూర్ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డిలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణతో పాటు ఆలయ నిర్వహకులు ఘనంగా స్వాగతం పలికి ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జలగం కుమార్, వీరమనేని యాకాంతరావు, గడ్డం యాక సోమయ్య, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, మొలుగూరి యాకయ్య గౌడ్, గోనె మహేందర్ రెడ్డి, గోనె అశోక్ రెడ్డి, లావుడియా భాస్కర్ నాయక్, బత్తిని సురేష్, బానోతు రమేష్, జలగం నాగభూషణం, మాడరాజు యాకయ్య, పెనుగొండ రమేష్ పాల్గొన్నారు.

భారీ పోలీసు బందోబస్తు ....

ఆలేటి ఎల్లవ్వ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు చర్యలు చేపట్టామని వర్ధన్నపేట ఎసిపి అంబటి నరసయ్య తెలిపారు. పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి తో పాటు ఎస్సైలు దూలం పవన్ కుమార్, లింగారెడ్డి, సజన కుమార్, రాజుల ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు చేపట్టామని తెలిపారు. ఆలయంలో భక్తులకు అందుబాటులో ఉండే విధంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని వైద్యాధికారి సిద్ధార్థ రెడ్డి తెలిపారు.

సంక్షేమ దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించాలి

- డీఆర్‌డీఏ పీడీ, మండల ప్రత్యేక అధికారిణి వసంత



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజాపాలనలో ప్రజలు సంక్షేమపథకాల కోసం చేసుకున్న దరఖాస్తులను గ్రామస్థాయిలో పారదర్శకంగా పరిశీలించాలని డిఆర్డిఏ పిడి, మండల ప్రత్యేక అధికారిణి వసంత సూచించారు. బుధవారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ సంక్షేమపథకాల దరఖాస్తుల పరిశీలన పట్ల పంచాయతీ కార్యదర్శులకు, వ్యవసాయశాఖ సిబ్బందికి, రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారిణి వసంత మాట్లాడుతూ ఈనెల 16 నుండి రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లకోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. పరిశీలనలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిశీలన కోసం వచ్చే బృందాలకు సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్న ప్రజలు సహకరించాలని సూచించారు. దరఖాస్తులపై ఎలాంటి అనుమానాలు ఉన్న పాలకుర్తి తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదులు చేయాలని, 9550147117 నంబర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, తహసీల్దార్ పి.శ్రీనివాస్, వ్యవసాయ శాఖ పాలకుర్తి సబ్ డివిజన్ ఉపసంచాలకులు అజ్మీర పరశురాంనాయక్, ఎంపీఓ రవీందర్, ఆర్ఐ రాకేష్, పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభబండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

నవతెలంగాణ-ఐనవోలు





మండల పరిధిలోని ఒంటి మామిడిపల్లి గ్రామం నుంచి ఐనవోలు జాతరకు ఏర్పాటు చేసిన ప్రభబండ్లను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. శ్రీమల్లికార్జునస్వామి వారి బ్రహ్మోత్సవాలు భాగంగా స్వామి వారికి మహానివేదనగా మార్నేని వంశస్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెద్దబండి శోభాయాత్ర కన్నుల పండుగగా సాగింది. టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఇంటి నుంచి ప్రత్యేకంగా అలంకరించిన పెద్దబండినికి మార్నేని వంశస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు లక్షలాదిగా తరలి వచ్చే భక్తుల కోసం ఐనవోలు పోలీస్ స్టేషన్ లో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే పరిశీలించి వాటి పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. జాతరలో కొత్త ఆర్టీసీ బస్సును వరంగల్ ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ కే భానుకిరణ్ ప్రారంభించారు. జాతరలోని తాత్కాలిక బస్ పాయింట్ వద్ద మంగళవారం హనుమకొండ డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని బస్సును ప్రారంభించారు.

మెరుగైన వైద్య సేవలు అందించండి : డిఎంహెచ్ఓ

ఐనవోలు జాతరకు వచ్చేటువంటి భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య వైద్యాధికారులకు, సిబ్బందికి సూచించారు. జాతరలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలను ఆయన పరిశీలించారు. ఈ శిబిరంలో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్నామని, అత్యవసర సేవలు నిమిత్తం 108 సర్వీస్ ను కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు. మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న దేవాదాయ ధర్మదాయ శాఖ వరంగల్ ఉప కమిషనర్ సంధ్యారాణి, సహాయ కమిషనర్ సునీత ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీసమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమం ఐనవోలు మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి

- టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ క్రీడలకు పూర్వవైభవాన్ని తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ సభ్యులు డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని నలిగాని తండాలో సేవాలాల్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి కబడ్డీ క్రీడలను సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షుడు ధారావత్ శంకర్‌నాయక్‌తో కలిసి డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి కునుసోత్ ప్రవీణ్‌నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవంసంత్‌సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో గిరిజన యువత క్రీడాకారులను చైతన్యం చేసేందుకు, క్రీడాకారుల్లో దాగి ఉన ప్రతిభను వెలికి తీసేందుకు నియోజకవర్గస్థాయి క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగాన్ని, క్రీడాకారులను మరింత ప్రోత్సహించేందుకు రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ,స్కిల్ యూనివర్సిటీ లను ఏర్పాటుకు ముందడుగు వేస్తుందని తెలిపారు. స్పోర్ట్స్ యూనివర్సిటీని, స్కిల్ యూనివర్సిటీ ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

క్రీడలపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. క్రీడలు మనోధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని, స్నేహభావానికి దోహదపడతాయని, క్రీడాకారులకు క్రీడా



వేదికలు అవసరమన్నారు. యువత చెడువ్యసనాలకు బానిసకాకుండ శరీరదృఢత్వం పెంచుకోవాలని సూచించారు. బంజారాలు జాగతం కావటానికి, ఐక్యంగా ఉండటానికి సేవాలాల్‌మహారాజ్ జయంతి స్ఫూర్తినిస్తాయని, అదే స్ఫూర్తితో గిరిజనులు చైతన్యమై సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు సిరికొండ విక్రమ్, తొర్రూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ యాదవ్, సేవాలాల్ విద్యార్థిసేన జనగామ జిల్లా అధ్యక్షులు అనిల్ నాయక్, మెడికల్ సిబ్బంది, గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు .

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ







నవతెలంగాణ-దేవరుప్పుల

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం కనుమ పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా మండలకేంద్రంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రాజారమ్మోహన్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న 247 మంది మహిళలకు ప్లేట్లు, యువతులకు,పిల్లలకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ముగ్గుల పోటీలలో ప్రథమ,ద్వితీయ,తతీయ విజేతలకు షీల్డ్, పారితోషికాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, కొడకండ్ల ఏఎంసి చైర్మెన్ నల్ల ఆండాలు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార, మండల ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్యా సజ్జన్, కాడబోయిన గణేష్,మహ్మద్ రసూల్,జిల్లా నాయకుడు కాసారపు ధర్మారెడ్డి, యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్, గ్రామ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య,జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : సంక్రాంతి పండుగ సందర్భంగా డివిజన్ కేంద్రంలో మహిళామణులు వేసిన అద్భుతమైన ముగ్గులకు, సంకాంత్రి ముగ్గుల పోటీలకు బహుమతులు స్పందన ఆర్ట్స్ అసోసియేషన్ తరపున రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ ఫోటోగ్రాఫర్ మొగుదుంపురం కిషోర్ మంగళవారం బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో రాజు, అర్జున్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం : మండలంలోని మాణిక్యపురం గ్రామ ఆడపడుచులకు సంక్రాంతి పండుగ సందర్భంగా చండీశ్వర ఒగ్గుకళా సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ముగ్గుల పోటీని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలో ఆడపడుచుల సృజనాత్మకతను వెలికితీయాలనే ఉద్దేశంతో ఈ సాంస్కృతిక ఉత్సవ కార్యక్రమాన్ని గ్రామంలోతొలిసారి నిర్వహించినట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధాన కార్యక్రమం ప్రజల సమక్షంలో నిర్వహించినట్లు వివరించారు.

మొదటి బహుమతి మరికుక్కల మల్లమ్మ, రెండవ బహుమతి ఏదుల మహేశ్వరి, ప్రోత్సాహక బహుమతులు-2 చౌదరపల్లి పద్మ, మరికుక్కల లక్ష్మిలకు బహుమతులు అందించారు.



ప్రాంతీయ రవాణా అథారిటీ సభ్యులుగా రావుల మురళీ నియామకం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:
కేసముద్రం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల మురళీకి తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ రవాణా అథారిటీ సభ్యులుగా నియమిస్తూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్ పంపించిన ఉత్తర్వు కాపీలను మహబూబాబాద్ ఎమ్మెల్యే గౌరవ భూక్య మురళీనాయక్ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ కష్టపడుతూ పని చేసే వారికి పదవులు వస్తాయని, భవిష్యత్తులో మరిన్ని నామినేటెడ్ పదవులు కేసముద్రం మండల నాయకులకు వచ్చేలా ముఖ్యమంత్రి సలహాదారుడు నరేందర్‌రెడ్డిని సమిష్టిగావెళ్లి కలిసి పదవులు కోరుదామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్‌రావు, పీసీసీ సభ్యులు దస్రునాయక్, బండారు దయాకర్, డీసీసీ ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సురేష్, మార్కెట్ డైరెక్టర్ వసంత రావు, వేముల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, పోలేపాక నాగరాజు, మాజీ సర్పంచ్ సాంబయ్య, శరత్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కళాకారులకు ఉపాధి కల్పించాలి

- ఎమ్మెల్యే మురళీనాయక్‌కు వినతి



నవతెలంగాణ-మహబూబాబాద్
తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉద్యమం అనేది ఉద్యోగ కళాకారులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆసంఘం జిల్లా అధ్యక్షులు కేదాస్ రమేష్, కార్యదర్శి పగిడిపాల వెంకటరావులు కోరారు. బుధవారం మహబూబాబాద్‌లో ఎమ్మెల్యే మురళీనాయక్ వినతిపత్రం సమర్పించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కళాకారులు కీలకపాత్ర పోషించారని, ఉద్యమకారులను విస్మరించారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ కళాకారులను ఆదుకుంటామని, ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని త్వరగా తెలంగాణ ఉద్యమ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధనాకుల రామారావు చట్టబోయిన యాకయ్య కల్లోజు పాండురంగాచారిలు పాల్గొన్నారు.

మహిళలు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

- నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర:



ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని, అన్నిరంగాల్లో రాణించాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ హనుమండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన మహిళలకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసానిసురేష్, సీనియర్ నాయకులు సంకెపల్లి రవీందర్‌రెడ్డి తో కలిసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మనం పుట్టిన ఊరు, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడం చాలా ముఖ్యమన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుని, భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా, వారి కాళ్లపై వారు నిలబడేలా స్వశక్తితో ముందుకు సాగాలన్నారు. సమాజంలో మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మా ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలను కాపాడుకుంటూ, వారి కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తామని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ముగ్గుల పోటీల్లో బొల్లెపల్లి మణెమ్మ, మార్గం సౌమ్య, కేశబోయిన బిందుశ్రీలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఇన్‌ఛార్జ్ విజయ్‌పాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, గ్రామ అధ్యక్షురాలు బెడద మంజుల, లావణ్య, ప్రశాంతిరెడ్డి, కవిత, ప్రధాన కార్యదర్శులు పొడిశెట్టి సైదులుగౌడ్, ఓరిగంటి సతీష్, ఉపాధ్యక్షుడు రంగు మురళీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు సీతారాం, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ.జాను, సీనియర్ నాయకులు బానోతు వెంకన్న, గ్రామపార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, కందుల యాకరాజు, చిలుక సంపత్, సుంకరి శ్రీను, సుంకరి అంజయ్య సుంకరి మురళీధర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాల సభను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి

నవతెలంగాణ-మహబూబాబాద్
ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ప్రతినిత్యం పోరాడుతుందని జనవరి 25న మానుకోటలో నిర్వహించే సీపీఐ శతాబ్ది ఉత్సవాల సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి పిలుపునిచ్చారు. బుధవారం సీపీఐ మహబూబాబాద్ పట్టణ విస్తృత కౌన్సిల్ సమావేశం రేషపల్లి నవీన్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా జనవరి 25న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వేలాది మందితో సీపీఐ శతాబ్ది ఉత్సవాల సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లా నలుమూలల నుండి 5,000 మందితో ఈనెల 25న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదే రోజు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి చిహ్నం, రైతాంగ సాయుధ పోరాట వీరుడు మానుకోట తొలి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ విగ్రహం ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, వెలుగు శ్రావణ్, జలగం ప్రవీణ్, ఆబోతు అశోక్ వంకాయలపాటి చిరంజీవి, మంద శంకర్, పద్మ, హర్షవర్ధన్ లు పాల్గొన్నారు.



మల్లిఖార్జున స్వామి, ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని మాచర్ల గ్రామంలో మల్లిఖార్జునస్వామి, ఎల్లమ్మ తల్లి జాతరలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్ మంగళవారం దర్శించుకున్నారు ఎమ్మెల్యే మురళీనాయక్ విచ్చేస్తున్న సందర్భంగా కమిటీ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. తదుపరి మొక్కులు చెల్లించారు. కమిటీ నిర్వాహకులు మల్లన్న జాతరకు సంబంధించిన పటాలను ఎమ్మెల్యేకు బహుకరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లిఖార్జున స్వామి, ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గం, మాచర్ల గ్రామం ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరారు. అతి త్వరలో జాతర వద్దకు వెళ్లే విధంగా రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇటీవల ఎమ్మెల్యే అయిన తరువాత వేయించిన సోలార్ లైట్స్, బోర్ మోటర్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న, జిల్లా నాయకులు వాంకుడోత్ కొమ్మాలు, బీరం శ్రీపాల్ రెడ్డి, మాదాసి రమేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి

- కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్
ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించాలఅని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్‌లు సంబంధిత అధికారులతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు , ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, తదితర అంశాలపై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడానికి జిల్లా యంత్రాంగం, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ విస్తరణ అధికారులు, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం అందే విధంగా కృషి చేస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. అందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను ఇప్పటికే క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాల చేత సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్,



తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డీసీవో వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనారాజు, సీపీవో సుబ్బారావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, డీఎవో విజయనిర్మల, డీవీహెచ్‌వో డాక్టర్ కిరణ్‌కుమార్, డీపీవో హరిప్రసాద్, గ్రౌండ్ వాటర్ డీడీ సురేష్, డీహెచ్‌వో మరియన్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

- వసతి గృహాల్లో డైట్ సక్రమంగా అందించాలి

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, గిరిజన, అన్ని సంక్షేమ వసతి గృహాలలో డైట్ రుచికరమైన ఆహారం సక్రమంగా అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశించారు బుధవారం హాస్టల్ నిర్వహణపై కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారిలతో కలిసి సంబంధిత ప్రత్యేక అధికారులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని, వసతి గృహాల నిర్వహణ తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, తదితర సౌకర్యాలను కల్పించాలని, విద్యార్థినీవిద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారులు నిత్యం హాస్టల్‌లను తనిఖీ చేయాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో ప్రత్యేక అధికారులు సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై సమీక్ష సమావేశం, తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అవసరం ఉన్న చోట అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, నిర్మాణం, మరమ్మత్తులు చేయాలన్నారు. ఆర్‌వో ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. క్లాస, స్టడీ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, పరిసర ప్రాంతాలు ఎప్పటికీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు, ఈసమావేశంలో జడ్పీసీవో పురుషోత్తం, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. సంక్రాంతి సంబరాలు



- పతంగులు ఎగురవేసిన ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్
మానుకోట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర బీసీ నేత శంతన్ రామరాజు సంబురాలు నిర్వహించారు. వచ్చే సంక్రాంతి నాటికి ఎమ్మెల్యే మురళీనాయక్‌కు మంత్రిపదవీ రావాలని ఫొటోతో రాసి ఉన్న పతంగులను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారిణి చంద్రలేఖ రామరాజు, చిన్నారి సాయిసింధు ఎమ్మెల్యే మురళీనాయక్‌కు సకినాలు, గారెలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలంతా పాడిపంటలతో, సుఖ సంతోషాలతో ఐకమత్యంతో సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలన్నారు. సూర్యుడు ఉత్తరాయణ పుణ్యకాలంలో ప్రవేశించిన ఈరోజు మకరసంక్రాంతి అని అన్నారు. ముఖ్యంగా పంటలు చేతికివచ్చి రైతుల కళ్లలో నూతనక్రాంతి నింపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. తనను ఆదరించి ఆశీర్వదించిన జనం కోసం అహర్నిశలూ కృషి చేస్తానన్నారు. వారి జీవన స్థితిగతుల మార్పు కోసం విద్య, వైద్య, ఆరోగ్య, పారిశుధ్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో పురోగాభివృద్ధి కోసం నాప్రయత్నం నిరంతరం కొనసాగుతుందన్నారు. శంతన్ రామరాజు మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాలుగా మానుకోట ప్రజలకు సేవాతత్వంతో కూడిన వైద్యసేవలు అందిస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడిన మంచిమనిషి ఎమ్మెల్యే మురళీ నాయక్ అని కొనియాడారు. వృత్తిపట్ల అంకితభావం, సేవానిరతి కలిగిన మురళీనాయక్ కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పిస్తే ఈప్రాంతం అన్నిరంగాల్లో పురోగాభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు. గెలిచిన సంవత్సరంలోనే రూ.360కోట్ల నిధులు నియోజకవర్గానికి వెచ్చించిన ఘనత మురళీ నాయక్‌దన్నారు. వచ్చే సంక్రాంతి నాటికైనా 'మంత్రి"కల నెరవేరాలని, నియోజకవర్గ ప్రజలు బలంగా కోరుకుంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో చిన్నారి ముత్యాల సాయిసింధుతో పాటు తెలంగాణ ఉద్యమకారుడు ధరంసోత్ నారాయణ్‌సింగ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గోనె శ్యామ్‌రావు, కొండి సాయికిరణ్ నేత, పద్మశాలి నాయకులు వేముల వెంకన్న, దొంతు నరేష్, గంద్రాతి మల్లేష్, రావిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి

- నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు
తొర్రూరు మండల కేంద్రంలోనీ ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్లో హనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించారు. సాంప్రదాయ ఆచారాలను, కళాత్మక నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి..విజేతలకు బహుమతులు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సాంస్కృతిక విలువలు, సాంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడం, భావితరాలకు అందించడం, సమాజంలో సానుకూలతను పెంచుతుందని, ముఖ్యంగా మహిళల సజనాత్మకతకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. కళారూపాల సంరక్షణ ముత్యాల ముగ్గుల వంటి భారతీయ సంప్రదాయ కళల ప్రాధాన్యతను గుర్తించి, భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని వారు పేర్కొన్నారు. సమాజ సేవలో భాగస్వామ్యం హనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ఈ ప్రయత్నం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని, సామాజిక సేవలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాలకు అండగా 'నవతెలంగాణ'

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి
- 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తొర్రూరు
సబ్బండ వర్గాల ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రజా గొంతుకగా నవతెలంగాణ దినపత్రిక ప్రజల ఆదరణ పొందుతుందని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీనియర్ జర్నలిస్టు తాటికొండ సదాశివరావు ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలను వెలికి తీయాల్సిన బాధ్యత పత్రికలపై ఉందన్నారు. పదిమందికి ఉపయోగపడే కథనాలను ప్రచురించే 'నవతెలంగాణ' పత్రికను ప్రజలు ఎల్లప్పుడూ ఆదరిస్తారన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రూపొందించిన నవతెలంగాణ-2025 క్యాలెండర్‌ను ఈనూతన సంవత్సరంలో 'నవతెలంగాణ' పత్రికకు మంచి ఆదరణ లభిస్తుందన్నారు. నిర్భయంగా నిజాలను వెలుగులోకి తీసుకురావడంలో 'నవతెలంగాణ' దినపత్రిక పాత్ర ప్రత్యేకమైనదన్నారు. అధికారులకు, పాఠకులకు, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా ప్రజాసమస్యలను తీర్చేందుకు 'నవతెలంగాణ' దినపత్రిక కృషి అభినందనీయమన్నారు. ఏపార్టీకి



కొమ్ము కాయకుండా, ప్రజల, రైతుల కష్టాలను, కార్మికుల సమస్యలను ప్రచురించడంలో 'నవతెలంగాణ' దమ్మున్న పత్రిక అని అన్నారు. నవతెలంగాణ మేనేజ్‌మెంట్, సిబ్బందికి, జర్నలిస్టులకు ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, సీనియర్ జర్నలిస్టులు గిరి కత్తుల శ్రీనివాస్, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు అడ్డెం కృష్ణగౌడ్, కెలిశెట్టి శంకర్, అంకం సురేష్, పంజాల శ్రీకాంత్ గౌడ్, వడ్లకొండ పోల్‌రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శాగంటి సందీప్

నవతెలంగాణ- మరిపెడ
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాగంటి సందీప్ అన్నారు. బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సన్మానించారు. ఈసందర్భంగా సందీప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో యూత్ కాంగ్రెస్ సభ్యులు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రభుత్వం పనితీరుపై ప్రచారం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మరిపెడ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొడ్డు సురేష్, ఉల్లెపల్లి గ్రామపార్టీ సీనియర్ నాయకులు బొడ్డు వెంకన్న, ఉల్లెపల్లి గ్రామ యువజన నాయకులు చెల్లమల్ల మహేష్‌రెడ్డి, గోరెంట్ల యాదాద్రి, కట్ల నాగరాజు, బంటు వినయ్ కుమార్, ఉల్లోజు మహేష్, బొడ్డు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



గృహ నిర్మాణ సంస్థ చీఫ్ ఇంజనీర్‌కి సన్మానం

నవతెలంగాణ-నెల్లికుదురు
రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చీఫ్ ఇంజనీర్ (సీఈ)గా నియమితులైన ఆత్మీయ మిత్రులు మూడవత్ చైతన్యకుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి షాలోతో ఘనంగా సత్కరించినట్లు బంజారా గ్రామ మాజీ సర్పంచ్ నేలకుర్తి వెంకటరెడ్డి తెలిపాడు. బుధవారం ఆయనను కేసముద్రం మండలంలోని కోరుకొండపల్లి వద్ద కలిసి ఆత్మీయ సమ్మేళనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మాచిన్ననాటి స్నేహితుడు చైతన్యకుమార్‌కి ఈ పదవీ వచ్చిన సందర్భంగా కొంతమంది కలిసి అతనికి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి చిన్ననాటి తీపి కబుర్లను గుర్తు చేసుకున్నామన్నారు. ఈకార్యక్రమంలో డేగల రంజిత్, డేగలఅశోక్ బానోతు సంతోష్ గూగుల్ శ్రీను ప్రజలు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలని ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం:



సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని కొత్తపేటలో ఇంటి ముందు ముగ్గులతో మహిళలు ప్రచారం నిర్వహించారు. ఈనెల 25 నుంచి 28 వరకు జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం కావాలని కొత్తపేట శాఖ ఆధ్వర్యంలో శాఖ సభ్యులు వారి ఇంటి ఎదురుగా ముగ్గులతో ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు బల్లెం ఆనందరావు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో శాఖ సభ్యులు కదారి విజయ, ఎర్రి భిక్షం, మంద దేవదానం, వెంకటయ్య, బల్లెం రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమయ్య మృతి

నాయకుల నివాళి.. కుటుంబానికి పరామర్శ..

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చామకూరి సోమయ్య మృతి చెందారు. మండలంలోని వెలికట్టే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమయ్య మృతి చెందడం బాధాకరమని పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమన్న అన్నారు. మంగళవారం సోమయ్య పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శచారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దేవేందర్ రాజు , బీసీ సెల్ మండల అధ్యక్షులు ధీకొండ శ్రీనివాస్, వెన్నం సోమిరెడ్డి, జలగం వెంకన్న, బందు వెంకన్న, మాలోతు వెంకన్న, వెన్నం శంకర్, కొమ్ము మల్లేష్ చామకూరు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో సాధారణ ప్రసవాలను పెంచాలి

నవతెలంగాణ-గార్ల:
ప్రభుత్వ ఆస్పత్రులలో సాధారణ ప్రసవాలను పెంచేందుకు వైద్య అధికారులు, సిబ్బంది నిరంతరం కృషి చేయాలని జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్ అన్నారు. మండలంలోని ముల్కనూరు పీహెచ్‌సీ హాస్పిటల్‌లో బుధవారం వైద్యాధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఎఎన్‌సీ రికార్డులను పరిశీలించి, కాన్పులను పెంచాలని అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈసమావేశంలో జిల్లా వైద్యాధికారులు సారంగం, విజయ్ కుమార్, శ్రవణ్‌కుమార్, రామకష్ణ, పీహెచ్‌సీ వైద్యాధికారి టి.శివకుమార్, సిబ్బంది ఉన్నారు.



యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-మరిపెడ



క్రీడల్లో గెలుపోటములు సహజమని, రెండింటిని సమానంగా తీసుకొని ఓటమి సైతం విజయంతో సమానమేనని మూలమర్రి తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాంకుడోతు రవినాయక్ అన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా సన్ రైజర్స్ యూత్ అసోసియేషన్ వాంకుడోతు తండా ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి బానోతు భార్గవ్, బహుమతుల దాత వాంకుడోత్ రవి నాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని, అందుకు ప్రతిఒక్కరూ చదువుతో పాటు క్రీడల్లో కూడా ఆసక్తిగా తమ ప్రతిభను కనబరచాలన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఫైనల్ మ్యాచ్ తోప్లాతండా ప్రథమ బహుమతి, ధరావత్ తండా ద్వితీయ బహుమతి సాధించగా, ఆ జట్లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈటోర్నమెంట్ విజయవంతం కావడానికి సహాయ సహకారాలు అందించిన వాంకుడోత్ రవినాయక్‌కు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో యూత్ కమిటీసభ్యులు, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నాచారంలో ముగ్గుల పోటీలు

బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని నాచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అద్వరంలో మహిళ మణులకు సంక్రాంతి,కనుమ పండగలకు కానుకగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటిల్లో బిస్కుల వర్శిని ప్రతిగమ బహుమతి రూ. 2.016, ద్వితీయ బహుమతులు దొగ్గేల సాధన,గోపు శ్రీజ,రూ.1.016, తతీయ బహుమతులు భూక్య మమత,మధురా రూ.516 నగదు అందజేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.





వైభవంగా కలియుగ వైకుంఠ నోములు

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో ఆర్య వైశ్య మహిళలు స్థానిక శివాలయంలో మంగళవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గంగిశెట్టి స్రవంతి, కొమురవెల్లి లిఖిత, కొమురవెల్లి స్వప్న, గర్రెపల్లి కుసుమలు రేపల్లె (శ్రీకష్ణునినుములు) వాడ కలియుగ వైకుంఠం నోములు నోచారు. ఆర్యవైశ్య మహిళలు వెన్న, పాలు, పెరుగు, మజ్జిగ కలిపి శ్రీకష్ణుని పూజించి నోములు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

యుఎఫ్ ఆధ్వర్యంలో ధ్రువీకరణ పత్రాలు

నవతెలంగాణ-మహదేవపూర్

తొలి,మలి తెలంగాణ ఉద్యమకారులను భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సన్మానించి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. మహదేవపూర్ మండల పియుఎఫ్ శాఖ అధ్యక్షులు సట్ల సత్యనారాయణ అధ్యక్షత వహించగా, జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహదేవపూర్ మండలంలోని మూడు కేటగిరీలకు చెందిన 80మంది ఉద్యమకారులకు ధ్రువీకరణ పత్రములు అందజేసి శాలువతో సత్కరించారు. ముందుగా తొలితరం ఉద్యమకారులను సన్మానించిన అనంతరం, పోలీసు కేసులు కాబడిన ఉద్యమకారులకు సర్టిఫికెట్లు అందజేయగా, పోలీసు కేసులు కాకుండా ఇప్పటికీ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన ముఖ్యులకు అందజేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారి డిమాండ్ నెరవేర్చాలని, ఈ పని చేయడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది తప్ప ఎలాంటి నష్టం వాటిల్లబోదని, ప్రజలలో భాగమైన నిరుపేద ఉద్యమకారులకు ప్రభుత్వం అన్ని రకాల ఆదుకోవాలని యాదండ్ల గట్టయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తొలి తరం ఉద్యమకారులు వామన్‌రావు, కేశవరావు, వెంకటేశ్వర చారి, షంషీర్ బేక్, పన్నాల కిషన్, చిటికేసి కిషన్, తన్నీరు అంకమ్మ రాఘవాచారి రాజమౌళి తదితరులు పాల్గొనడం విశేషం. కార్యక్రమాన్ని నిర్వహణలో ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్, ఆనుకారి ప్రభాకర్, జాడిగట్టయ్య, అయ్యూబుద్దీన్,ఠాగూర్ రమేష్ సింగ్, మేసినేని వెంకటేశ్వరరావు, పోత రమేష్, బుర్ర మహేష్ లతో పాటు ఉద్యమకారులు పాల్గొన్నారు.

ఓసి త్రీ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గణపురం

ఓసి త్రీ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఎం కనకయ్య, గౌరవ అధ్యక్షులుగా ఎస్ రవి, ఉపాధ్యక్షులుగా శశికుమార్ ప్రధాన కార్యదర్శిగా బాలకష్ణ, కార్యదర్శిగా దేవేందర్, కోశాధికారిగా అశోక్, కార్యవర్గ సభ్యులుగా కుమార్‌రెడ్డి శ్రీనివాస్ మల్లేష్ వేణు మహేందర్‌రావు, సురేందర్, సలహాదారులుగా వంశీ హకీంపాష, రాజులు ఎన్నికయ్యారు.

సగర ఉప్పర సంఘం మండల కమిటీ ఎన్నిక

. నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల సగర ఉప్పర సంఘం నూతన కమిటీని మంగళవారం జిల్లా సగర ఉప్పర హడాహక్ కమిటీ కన్వీనర్ కురిమిళ్ల కుమారస్వామి, జిల్లా మాజీ అధ్యక్షుడు ఎంజాల రమేష్, రాజన్న, శ్రీధర్, సుధాకర్ గార్ల ఆధ్వర్యంలో జూకంటి సురేష్‌ను మండల ఉప్పర సగర సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించి అధ్యక్షునిగా ఎన్నుకున్న పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సగర ఉప్పర సంఘం అభివృద్ధికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షుడిగా పోలంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా జూకంటి రాజేందర్, కోశాధికారిగా జూకొంటి సందీప్ కుమార్, ఉపాధ్యక్షుడిగా కుడుపాక కష్ణ, కాని గంటి కిరణ్, సంయుక్త కార్యదర్శిగా ఆయిలి సాంబమూర్తి, పోతుల రాకేష్, ప్రచార కార్యదర్శిగా మస్క రాజశేఖర్ నియమితులయ్యారు.

బాధితున్ని కుటుబానికి 'సిరికొండ' పరామర్శ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కర్కపల్లి గ్రామానికి చెందిన జన్నే సమ్మయ్య అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి ఆసుపత్రికి వెళ్లి బాధితున్ని పరామర్శించారు. సంబధిత వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు

సంక్రాంతి సందర్భంగా మన ఊరు మన ఆటలు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని రాపల్లికోట గ్రామంలో సంక్రాంతి సందర్భంగా మన ఊరు-మన ఆటలు కార్యక్రమంలో భాగంగా వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొన్న వారికి విజేతలకు కాట్రేవుల లక్ష్మీ-నారాయణ యాదవ్ బహుమతికి రూ.1000, 2వ బహుమతికి రూ.500అందజేశారు. ఊరి యువకులకు వాలీ బాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బొగ్గుల తిరుపతి యువకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మేనేజ్మెంట్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని కుందనపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అరకొండ రాజయ్య సోదరుడు ఆరకొండ మదనయ్య గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ మృతదేహం వద్ద నివాళులర్పించి, మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి పొన్నం సాంబయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు పంజాల రవి, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరకొండ క్రాంతి.మాజీ సర్పంచ్ ఆరకొండ రాజయ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిని మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సుధాకర్‌ను జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులకు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, కాంగ్రెస్ నాయకులు కూర వెంకట్రాజిరెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపెల్లి కిరణ్‌రావు, కాంగ్రెస్ నాయకులు తోటగట్టయ్య, బండి రవి, ఏనుగు లచ్చిరెడ్డి, బిక్కినేని సంపత్ రావు, సంగి రవి, గంధం సారయ్య, అడగని రామారావు, చింతలపల్లి స్వామిరావు, గునిగంటి మహేందర్, మారం రామ్‌రెడ్డి, లద్దులూరి ఐలయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జీఎస్‌ఆర్‌ను సన్మానించిన చిన్ననాటి స్నేహితులు

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావును బుధవారం చిన్ననాటి స్నేహితులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. తాళ్లపల్లి రాజన్న, మారగాలి సదానందం, శ్రీనివాస్ వారి చిన్ననాటి తీపి గుర్తులు నెమరువేసుకున్నారు. తన మిత్రుడు భూపాలపల్లి ఎమ్మెల్యే కావడంపై హర్షం వ్యక్తం చేశారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివీద్ధి చేస్తున్నాడని. మరింత అభివృద్ధి చేసి మంత్రి హోదాలో ఉండాలని కొనియాడారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

బుక్క సంక్షేమ సంఘం, తెలంగాణ కారోబార్ అండ్ సిబ్బంది అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ కారోబార్ అండ్ సిబ్బంది అసోసియేషన్ 2025 క్యాలెండర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బుక్క అయ్యావార్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్య శీను మండల అధ్యక్షులు వర్మని సమ్మయ్య జిల్లా అధ్యక్షుడు వైద్య రమేష్ జిల్లా అధ్యక్షుడు వైద్య రమేష్, గౌరవ అధ్యక్షులు వడల రమేష్ , మండల కమిటీ సభ్యులు పేర్ల అంజనేయులు, సాదుల రాజు,అన్నం సత్యనారాయణ, వైద్య రవీందర్ వైద్య వేణు, మహేష్, రంగయ్య, వెంకట నరసయ్య పాల్గొన్నారు.

జనవరి 26 నుంచి 4 పథకాల అమలు

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

16 నుండి 20 వరకు గ్రామ సభలకు

జిల్లా ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-ములుగు



అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ, 16 నుండి 20 వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు జిల్లా ప్రజలు సహకరించేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, జనవరి 16 నుండి 20వరకు గ్రామ సభలు నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత, ఏ గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎంపిడిఓలను సంప్రదించి సందేహాలను నివత్తి చేసు కోవాలని లేదా కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

స్థానిక సంస్థల సమన్వయ కమిటీ సభ్యులు దుర్గం రమణయ్య, కాక లింగయ్య

కాటాపూర్, బీరెల్లి ఎంపిటిసి పరిధి కమిటీలు ఏర్పాటు

నవతెలంగాణ-తాడ్వాయి



బిఆర్ఎస్ పార్టీ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని, బిఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు, ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్లు కాక లింగయ్య, రేగ నరసయ్యలు అన్నారు. బుధవారం మండలంలోని కాటాపూర్, బీరెల్లి గ్రామాల ఎంపిటిసి పరిధిలోని ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హాయంలోనే మండలంలోని కాటాపూర్, బీరెల్లి, రంగాపూర్ గ్రామాల అభివృద్ధి జరిగిందన్నారు. మిషన్ కాకతీయతో అన్నారం పెద్ద చెరువు, పంబాపూర్ చెరువు, బీరెల్లి చెరువు, నర్సాపూర్ చెరువుల అభివృద్ధి జరిగిందన్నారు. కాటాపూర్‌లో సబ్‌స్టేషన్ ఏర్పాటు, సబ్ స్టేషన్ ఏర్పాటు, నిరు పేదలకు ఇంటి స్థలాలపంపిణీ, డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు పంపిణీ జరిగిందన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కూడా బీఆర్ఎస్ పార్టీదేనని అన్నారు. గ్రామాల్లో ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. అనంతరం కాటాపూర్ ఎంపీటీసీ పరిధి బీఆర్ఎస్ సమన్వయ కమిటీ లో దొడ్డి రంజిత్, దానక నర్సింగారావు, తడక సాయి, ఎస్ డి వహీద్, ఇందారపు లాలయ్య, మైపతి లక్ష్మీ నర్సయ్య, సాయిరి లక్ష్మీ నర్సయ్య, అప్పాజీ రతన్, తాటి శ్రీను ,ఇటికారి కష్ణ, బీరెల్లి ఎంపీటీసీ పరిధిలో సమన్వయ కమిటీ సభ్యులు గా బాసాని రామకష్ణ, నూశెట్టి రాము, బక్క శ్రీను, మెస్సు శ్రీను, పెనక విశ్వనాథం, బాడిష శంకర్, ఇర్ప విష్ణు, ఇర్ప ప్రసాద్ సభ్యులతో కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాసరెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దిడ్డి మోహన్‌రావు, సీనియర్ నాయకులు ముంద్రాతి రాజమౌళి, మండల సమన్వయ కమిటీ సభ్యులు గోపెన బోయిన కొమరయ్య, జీడి బాబు,పాయం నరసింహారావు, కొండూరి నరేష్, మాజీ మండల అధ్యక్షులు నూశెట్టి రమేష్, రంగు సత్యం, మాజీ సర్పంచులు పుల్లూరి గౌరమ్మ, పులి పెద్ద నరసయ్య గౌడ్, మేడిశెట్టి నరసింహయ్య మేడిశెట్టి మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ వహీద్, మాజీ మండల కో ఆప్షన్ మెంబెర్ దిల్వర్ ఖాన్, ఇందారపు లాలయ్య, బందెల తిరుపతి, పాలకుర్తి బాబు,పల్లేర్ల మహేశ్వర చారి, లంజపెల్లి వెంకటేష్, దిడ్డి సూర్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై సర్వే పరదర్శకంగా కొనసాగాలి

డీఎం శ్రీరామ్‌పతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



నేటి నుంచి జరగబోయే రైతు భరోసా, ఇందిరమ్మ అత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం లబ్దిదారుల ఎంపిక చేపట్టే సర్వేను పారదర్శకంగా చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి, సివిల్ సప్లయ్ డీఎం శ్రీరామ్‌పతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సర్వే లపై కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగు పథకాలను పారదర్శంగా ప్రజలకు అందజేయాలని ఉద్దేశంతో నాలుగు రోజుల పాటు సర్వేను చేపట్టిందన్నారు. కుల గణన ద్వారా ఇప్పటికే వివరాలు సేకరించామన్నారు. అన్నిశాఖల అధికారులు టీంలుగా విడిపోయి అర్హులైన వ్యక్తులను గుర్తించడం జరుగుతుందన్నారు. అనర్హులను అర్హులుగా నమోదు చేస్తే సంబంధిత సర్వే టీం సభ్యుడు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కమిటీల ఏర్పాటు పంచాయతీ కార్యదర్శులు, గ్రామ స్పెషల్‌ఆఫీసర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, హౌసింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులు, మండల తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వ్యవసాయ అధికారులు, ఏపీఓలు, ఏపీఎంలు సర్వే కమిటీగా ఏర్పాటు అయ్యి సర్వే చేస్తారన్నారు. నాలుగు రోజుల పాటు సర్వే అనంతరం గ్రామ పంచాయతీల్లో ఈ సర్వేలపై గ్రామ సభలు ఉంటాయన్నారు. అప్పుడు గ్రామస్తులంతా ఈ పేర్లను గుర్తించి అర్హులు, అనర్హులు అనేది తేల్చాల్సి ఉంటుందన్నారు. ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. అట్టడుగు స్థాయి ఉన్న వారికే ప్రభుత్వం ఈ పథకాన్ని వర్తింప చేస్తోందన్నారు. కుటుంబానికి రూ.1.50లక్షల వార్షిక ఆదాయం ఉంటే వారికి రేషన్ కార్డు వస్తుందని తెలిపారు. సొంత స్థలం ఉండి ఇంటి లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు, వ్యవసాయం సాగులో ఉన్న పట్టాదారుడికి రైతు భరోసా వస్తుందని తెలిపారు.

గ్రామసభలకు ప్రజలు సహకరించాలి

జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి దేవరాజ్

నవతెలంగాణ-తాడ్వాయి




అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా చూడాలని ములుగు జిల్లా పంచాయతీ అధికారి(డిపిఓ), మండల ప్రత్యేక అధికారి ఒంటేరు దేవరాజ్ అన్నారు. బుధవారం మండలంలోని ఎంపీ డీవో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో సుమన వాణి, వ్యవసాయ శాఖ అధికారి నల్లెల శ్రీధర్ ఎంపిఓ శ్రీధర్‌రావు, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు అమలులో పటిష్ట కార్యాచరణ, 16 నుండి 20 వరకు నిర్వహించ నున్న గ్రామ సభలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 18 గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఎంపీఓ శ్రీధర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ సాంబయ్య, మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు బెజ్జూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి నారాయణ, సింగిల్ విండో డైరెక్టర్లు సిద్దిరెడ్డి, లింగ చారి, మల్లయ్య, బీసీ సెల్ అధ్యక్షులు పులి రవిగౌడ్, నాయకులు కోటే నరసింహులు, చర్ప రవీందర్, రాజేందర్, ముజఫర్, శ్రీను, బండారి చంద్రయ్య పాల్గొన్నారు.

అన్నంపల్లిని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్

నవతెలంగాణ-ములుగు



మండలంలోని జగ్గన్నపేట శివారు అన్నంపల్లి గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం గ్రామంలో స్థానిక ప్రజలతో కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసే గ్రామ పంచాయితీ భాగంగా ములుగు మండలంలోని అన్నంపల్లి గ్రామాన్ని కూడా కొత్త గ్రామ పంచాయితీ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అన్నంపల్లి గ్రామం ఇంతకుముందు జగ్గనపేట గ్రామ పరిధిలో ఉందని, ములుగు పట్టణానికి సుమారుగా 4కిలో మీటర్లు,జగ్గనపేట గ్రామానికి సుమారుగా 5కిలో మీటర్ల దూరంలో ఉంటుందనీ,గ్రామాల్లోని ప్రజలు అన్ని రకాల సౌకర్యాలకు ఇబ్బందులు పడుతున్నందున అన్నంపల్లిని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. అన్నంపల్లిని గ్రామ పంచాయతీగా చేయని పక్షంలో గ్రామంలోని విద్యార్థులు ఉద్యోగులు మేధావులను అందరిని కలుపుకొని అన్నంపెల్లిని నూతన గ్రామ పంచా యతీగా ప్రకటించే కార్యకారణ తయారు చేసుకుని ముందుకు వెళతామని అన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ములుగు : జిల్లా కేంద్రంలోని తిరుమల థియేటర్ వద్ద ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు అందజా 60నుండి 65వరకు ఉంటుందనీ. దుస్తులు మాసిన తెల్లని షర్ట్, గ్రీన్ రెడ్ కలర్ దుప్పటి కప్పుకొని మంగళవారం మృతి చెంది ఉండగా మృతుని వివరములు గుర్తించబడలేదనీ ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వరరావు తెలిపారు. మృతదేహాన్ని ములుగు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురిలో భద్రపరిచినట్లు తెలిపారు. బుధవారం గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ కిరిటీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

స్థానిక బీఆర్ఎస్ నాయకులను బుధవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కరీంనగర్లో అభివద్ధి పథకాలపై అధికార యంత్రాంగం నిర్వహిస్తున్న సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మరో ఎమ్మెల్యే సంజయ్‌ను ఆగౌరపరచాడని ఎమ్మెల్యే సంజయ్ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కౌశిక్‌రెడ్డిని హైదరాబాదులో పోలీసులు అరెస్టు చేశారు. టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల వరలక్ష్మి నరసింహారావు అరెస్టు నిరసిస్తూ నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పత్రిక ప్రకటన చేశారు. కాగా స్థానిక ఎస్సైతాజుద్దీన్ సిబ్బందితో కలిసి లక్ష్మినరసింహారావుతో పాటు నాయకులు ప్రదీప్‌రావు వలీబాబా తాడూరి రఘు బాస పుల్లయ్య చిప్ప నాగరాజు మెరుగు వెంకటేశ్వర్లు ముస్తఫా కిరణ్ తుమ్మ మల్లారెడ్డిలను ఉదయం 6 గంటలకు ప్రాంతంలో హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం సాయంత్రం సమయంలో వారి సొంత పూచి కత్తు పై వారిని ఎస్ఐ ఇంటికి పంపించారు.

మాయావతి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ములుగు



బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పి)జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహెంజి కుమారి మాయావతి 69వ జన్మదిన వేడుకలు రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాల మేరకు బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పి) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర బెహెంజి కుమారి మాయావతి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్‌వర్మ మాట్లాడారు. దేశంలో ఉండే 85శాతం బహుజనుల కోసం, మహనీయులు పూలే, అంబేద్కర్, కాన్షిరాం మార్గంలో నడిచి ఈ సమాజం కోసం తన వ్యక్తి గత జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయురాలు మాయవతి అని అన్నారు. భారతదేశ బహుజన ప్రజలకు భారత రాజ్యాంగమే రక్షణ కవచం లాంటిది. అట్లాంటి రాజ్యాంగాన్ని కాపాడటం కోసం నిరంతర పోరాటం చేసేది కేవలం బహుజన్ సమాజ్ పార్టీ అని ఆయన అన్నారు. తెలంగాణలో కూడా బహుజన రాజ్యాధికారం సాధించే దిశగా బహుజనులైన మనం కలిసికట్టుగా పోరాటం చేయాలని అన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు కోగిల అజయ్ కుమార్,జిల్లా నాయకులు రవిరాజ్, కిరణ్, సాంబయ్య, కుమార్, ప్రశాంత్, మల్లేష్, రాకేష్, రమణాచారి, సమ్మయగౌడ్,రాజు పాల్గొన్నారు.

పకడ్బందీగా పని చేయాలి: తహసీల్దార్

నవతెలంగాణ-మంగపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతూ భరోసా, ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు పథకాల లబ్దిదారుల ఎంపికలో అలసత్వం వహించకుండా ప్రతి ఒక్కరు పకడ్బందీగా పని చేసి అర్హులైన వారిని గుర్తించాలని తహసీల్దార్ తోట రవీందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి తులా రవి అధ్యక్షతన మండలంలోని వ్యవసాయ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులతో సన్నాహక సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ తోట రవీందర్ మాట్లాడుతూ నాలుగు పథకాల అమలు చేయటలో భాగంగా సమన్వయ కమిటీల ఏర్పాటు చేయడంతో పాటు అర్హులను గుర్తించడానికి క్షేత్ర స్థాయిలో పర్యటించాలని అనంతరం గుర్తించిన అర్హుల జాబితాతో గ్రామ సభల ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో ఎం.పీ.డీ.ఓ బి. భద్రు, మండల వ్యవసాయ అధికారి నేదునూరి చేరాలు , ఎం.పీ.డీ.ఓ సూపరెండెంటివ్ ఆలేటి సుదర్శన్, ఎం.పీ.ఓ మమత, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్ రావు

నవతెలంగాణ- ములుగు

జిల్లా కేంద్రంలోని తిరుమల థియేటర్ వద్ద ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు అందజా 60నుండి 65వరకు ఉంటుందనీ. దుస్తులు మాసిన తెల్లని షర్ట్, గ్రీన్ రెడ్ కలర్ దుప్పటి కప్పుకొని మంగళవారం మృతి చెంది ఉండగా మృతునివివరములు గుర్తించబడలేదనీ ములుగు ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వరరావు తెలిపారు. మృతదేహాన్నిములుగు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురికి తరలించి భద్రపరిచినట్టు తెలిపారు. ఎవరూ రాకపోవడంతో బుధవారం బుధవారం ములుగు గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ కిరిటీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఫిర్యాదుదారునికి అంత్యక్రియల నిమిత్తం అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

తెలంగాణ-గణపురం

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసనగా హుజురాబాద్ బయల్దేరిన స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులను మంగళవారం గణపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు, ముందస్తు అరెస్ట్ తీసుకున్న వారిలో మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పోలుసాని లక్ష్మీ నరసింహారావు, మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ దాసరి రవి, మండల యూత్ నాయకులు మాటేటి రమేష్ ఉన్నారు.

ఆత్మీయ సన్మాన మహోత్సవం

నవతెలంగాణ-టేకుమట్ల

గర్మిళ్లపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దాసారపు సదానందం అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో విద్యుత్ శాఖలో లైన్‌మెన్‌గా పని చేస్తూ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందగా బుధవారం ప్రజలంతా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ, వివిధ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు.



అనంతరం గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షులు దాసారపు సదానందం ఎంపిటిసి తిరుమల లచ్చిరెడ్డి, ఉప సర్పంచ్ పుప్పాల రాజు మాట్లాడుతూ తను లైన్మెన్‌గా పని చేసిన మూడు సంవత్సరాల్లో విద్యుత్ శాఖలో నూతన ఒరవడివి సృష్టించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ నాణ్యమైన విద్యుత్తును అందించి రైతుల పంట పొలాలను కాపాడి ఎంతో సేవ చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దొడ్డ కోటి, నాయకులు ఆడేపు సంపత్, గీద శ్రీధర్‌రెడ్డి, సొరుపాక సదానందం, మద్దెల కుమార్, మానుపాటి సదయ్య, నల్లబెల్లి ముండయ్య, నాగుల నరేందర్, పిట్టల వీరయ్య, దాసారపు రమేష్, నల్లవెల్లి అన్నయ్య, వేమ నరసయ్య దాసారపు భాస్కర్, మదన మునీందర్, కొలాని రాజ్‌కుమార్ కలికోట గౌడ సంఘం అధ్యక్షులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

వరంగల్



హస్త కళాకారుడు చిమ్మని బాలరాజు మృతి

నవతెలంగాణ-వరంగల్:
తన అపారమైన కళా కౌశల్యంతో ఎన్నో దేవతా విగ్రహాలను, అద్భుతమైన శిల్పాలను మలచి మా గుడి తో పాటు తెలుగు రాష్ట్రాలలో అనేక దేవాలయాలకందించి పంచలోహ విగ్రహాలకు మన రంగశాయిపేటను కేరాఫ్ అడ్రస్ గా మార్చిన ప్రముఖ హస్తకళాకారుడు చిమ్మని బాలరాజు అనారోగ్యంతో బుధవారం రాత్రి మరణించారు. చిమ్మని బాలరాజు వివిధ దేవాలయాలలో గత 50 సంవత్సరాలుగా తాను చేసిన విగ్రహాలను ప్రతిష్టాపించి ప్రతి ఒక్కరు కూడా ఇప్పటికీ ఆయొక్క విగ్రహాలను పూజిస్తున్నారు, తన కళారూపాలు వారు లేకున్నా కలకాలం మన మనసులో ఉండిపోతాయి. వారు తయారు చేసినటువంటి కళారూపాలు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న దేవాలయాలలో ప్రతిష్టాపించి ప్రతిరోజు పూజలు అందుకుంటున్నాయి. వారు పరమపదించడం మన రంగశాయిపేట గ్రామానికి తీరనిలోటు.

ఉర్సు ఉత్సవాలను సజావుగా నిర్వహించాలి: ఏసీపీ

నవతెలంగాణ-పర్వతగిరి
మండలంలోని ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్ దర్గాలో నేటి నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఉర్సు ఉత్సవాలను సజావుగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఏసీపీ తిరుపతి సూచించారు. అన్నారం షరీఫ్ దర్గాను బుధవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజగోపాల్ పర్వతగిరి, ఎస్సై భోగం ప్రవీణ్ కుమార్, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రియాజ్, దర్గా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్
నగరం నడిబొడ్డున పోచమ్మమైదాన్ కేంద్రంలో రాణి రుద్రమదేవి విగ్రహం వద్ద లక్ష డప్పుల వెయ్యి గొంతుకల మాదిగ మహా కళానేతల సాంస్కృతిక యాత్రను విజయవంతం చేసే కార్యక్రమంలో భాగంగా బుధవారం గోడపత్రిక ను ఆవిష్కరించారు. బీసీ నేత ఆడెపు రవీందర్ మాట్లాడుతూ గత 30 ఏళ్ల నుండి ఏబీసీడీ వర్గీకరణ అమలు కోసం పోరాడుతున్న మందకృష్ణ పోరాటం హర్షించ దగిందని కొనియాడారు. ఈకార్యక్ర మానికి ప్రముఖ కళాకారులు గాయకులు గడ్డం సుధాకర్, పోలేపాక యాదగిరి ప్రసాద్, లింగాల ఇమ్మానియేల్, ఆకులపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలపై మండల కేంద్రం లోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం రెవెన్యూ, అగ్రికల్చర్, పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా డీ పీ ఓ కల్పన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని, వివిధ మండల శాఖ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎంపీఓ శ్రీనివాస్, ఏవో ప్రశాంత్ కుమార్, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో సర్వే నిర్వహించాలి..

మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ

నవతెలంగాణ- చెన్నారావుపేట
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు ప్రభుత్వ పథకాలపై గ్రామాలలో సర్వే నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, సర్వే టీం అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, సర్వే టీం అధికారులు తమ సర్వేను గ్రామాలలో పారదర్శకంగా నిర్వహించి గ్రామసభలను ఏర్పాటు చేసి అసలైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్ ఫణి కుమార్, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, మండల వ్యవసాయ అధికారి చిట్టిరెడ్డి గోపాల్‌రెడ్డి, మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ రణధీర్, పశు వైద్యాధికారి జాటోతు మంజీలాల్, సర్వే టీం అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా కల్వర్టు నిర్మాణం..

నాణ్యత లేని పనులు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని జమాల్‌పురం శివారు డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద బొంది వాగు పై నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా నిర్మిస్తున్నారు. ప్రభుత్వం నుంచి రూ.80 లక్షలతో దీని నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. కల్వర్టు నిర్మాణంలో వాగు పొడువునా 7 వరుసలతో పైపులు వేసి, అప్రోచ్ వర్క్ చేసి పైన సీసీ రోడ్డు వేయాల్సి ఉంది. అయితే కొద్ది రోజుల క్రితం ఇక్కడ పనులు ప్రారంభించగా బేస్ లెవల్ వర్క్ నాణ్యతతో చేయడం లేదని స్థానికులు ఆరోపించారు. సిమెంట్‌తో బేస్ పోసే వద్ద బురదమయంగా ఉన్నప్పటికి సంబంధిత కాంట్రాక్టర్ ఏమి పట్టనట్టుగా అలాగే నిర్మిస్తున్నాడన్నారు. లోకల్ నాసిరకం ఇసుకతో నిర్మాణం చేస్తున్నారని, కల్వర్టు నిర్మాణం ప్రారంభంలోనే అస్తవ్యస్తంగా నిర్మిస్తున్నారని, ఇలా చేస్తే అనతి కాలంలోనే శిథిలావస్థకు చేరుకుంటుందని గ్రామస్తులు అంటున్నారు. నిర్మాణం పనులు జరిగే చోట సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మౌళిక సదుపాయాలు కల్పించాలి

నవతెలంగాణ-పర్వతగిరి
మండలంలోని ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్ దర్గాలో ఉర్సు ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముజావర్లను ఆయన కోరారు.అలాగే బస్సు సౌకర్యాలు, తాగునీరు, మరుగుదొడ్లు, పలు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గొడుగు రమేష్, నాయకులు నరెడ్ల సంతోష్, ఎండీ.భాషా తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పెద్ది పరామర్శ..

నవతెలంగాణ-చెన్నారావుపేట



మృతుడి కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్ రెడ్డి పరామర్శించారు. అమీనా బాద్ మోడల్ స్కూల్ ఎస్ఎంసీ కమిటీ వైస్ చైర్మన్ కలకోట లక్ష్మణమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతని చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న గ్రామ మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, అమ్మ రాజేష్, మాజీ ఉప సర్పంచ్ కొనకటి రాజు, తోట రమేష్, పెంతల బుచ్చిరెడ్డి, అరిగెల మల్లయ్య, రాజు, వడ్డె శంకర్, కేశపాక విజేందర్, కడుదూరి అనిల్, సింగిరెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలను నిలపడానికి మహిళలు ముందుండాలి

శెట్టి వెంకన్న, రైతు సంఘం జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడానికి మహిళలు ముందు ఉండాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న పిలుపునిచ్చారు. బుధవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో డోర్నకల్ మండలం పెరుమాండ్ల సంకీస లో గ్రామ శాఖ సంక్రాంతి ముగ్గుల పోటీ లను నిర్వహించారు ముఖ్యఅతిథిగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకన్న ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ గ్రామకార్యదర్శి గుండు రవి, గ్రామ నాయకులు కోర్ని శ్రీను, దోమల శ్రీను, ఆర్.మారుకొండయ్యా, ఎస్.గురవయ్య, షేక్. జాహిరఖాన్, మహిళా సంఘం నాయకురాలు శెట్టి జయమ్మ, టిఆర్ఎస్.నాయకులు కాశంవెంకన్న, తుమ్మ వెంకటరెడ్డి, గోవర్ధన్ గుండు ఉపేందర్, శెట్టి నవనితరావు, గుండు సరోజ తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు







నవతెలంగాణ-గూడూరు
మకర సంక్రాంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు భోగి సంక్రాంతి కనుమ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల మధ్య నిర్వహించారు. సంక్రాంతి పురస్కరించుకొని గూడూరు చంద్రగూడెం ప్రాంతాలలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా మట్వాడ గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు, తాడు గుంజుడు పోటీలు సాంస్కృతిక కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలను గ్రామ పటేల్ మాజీ ఎంపీపీ రేగ వెంకటేశ్వర్లు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కళా సమితి సభ్యులు మేడ కళా వెంకట్, ముయ్యబోయిన వెంకన్న, హరిబండి లక్ష్మయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు వాసం వీరస్వామి, దాతలు వాసం ఆనంద్‌కుమార్, వాసం నిరంజన్, ముయ్యబోయిన వెంకన్న, లింగాల కిరణ్ కుమార్, గ్రామస్తులు తీగల సాగర్‌రావు, గుగ్గుల నరసింహ, ఈసం రమేష్, బిక్కి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల:
మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో మంగళవారం సంబరాల సంక్రాంతితో పల్లెల్లో సందడి నెలకొంది. యువతులు, మహిళలు, చిన్నారులు తమ ఇండ్ల ముందు వాకిల్లలో రంగు రంగుల ముగ్గులతో పండుగకు ఆహ్వానం పలికారు. గుమగుమలాడే పిండి వంటలతో అతిథి మర్యాదలు అదరహో అనిపించాయి. పట్టణాలలో ప్రభుత్వ ప్రయివేట్ ఉద్యోగాలు చేస్తున్న ఉద్యోగులు, ఆరుగాలం పంట చేనులో వ్యవసాయ పనులు చేసే రైతులు, కూలీలు సంక్రాంతి పండుగ రోజును ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన పలు రకాల ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు సంక్రాంతి శోభను రెట్టింపు చేశాయి. ఊరూ వాడా, చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ఆటపాటలతో ఆనందంలో మునిగి తేలారు.

పెద్దవంగర:
మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు మంగళవారం వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుండే మహిళలు, యువతులు ఇంటిముందు రంగురంగుల ముగ్గులు వేసి, భోగి మంటలు నిర్వహించారు. అలాగే చిన్నారులు గాలిపటాలు ఎగురవేస్తూ సందడి చేశారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ముగ్గుల పోటీలు, క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

అంగరంగ వైభవంగా దూడల మల్లన్న జాతర

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని గోపనపెల్లి లో దూడల మల్లిఖార్జున స్వామి దేవాలయం లో జాతర బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏటా కనుమ పండుగ రోజున ఇక్కడ జాతర నిర్వహిస్తారు. ఈసందర్భంగా చుట్టుపక్కల మండలాలతో పాటు వరంగల్, హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల తదితర పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తమ మొక్కులు సమర్పించుకున్నారు. బోనాలు, పట్నాలు, వరంపట్టుడు, స్వామి వారిని పల్లకిలో తీసుకెల్లుడు తదితర మొక్కులను భక్తులు చెల్లించుకున్నారు. కాగా ఆలయం చుట్టూ ప్రభబండ్లను ఊరేగింపుగా నిర్వహించారు. ఒగ్గు పూజారులు పట్నాలు వేసి ఒగ్గు కథ చెప్పారు. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. జాతర ప్రాంగణంలో వివిధషాపులు వెలువడంతో భక్తుల సందడి నెలకొంది.

మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి
గోపనపెల్లి దూడల మల్లన్నను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులు బుధవారం వేర్వేరుగా దర్శించుకున్నారు. ఈసందర్భంగా వారికి ఆలయ కమిటీ పాలకవర్గం, పూజారులు భానుప్రకాశ్ డప్పు చప్పుళ్ల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, ఆలయ చైర్మన్ బెల్లం రాధికరాజు, మాజీ ఉపసర్పంచ్ సూర అశోక్, నాయకులు యాకూబ్, బెల్లం రవి, రంగు రంజిత్ తదితరులు పాల్గొన్నారు. కాగా జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై బి.ప్రవీణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మల్లికార్జున స్వామిని దర్శించిన మాజీ మంత్రి, మాజీ మేయర్

నవతెలంగాణ-వర్ధన్నపేట
జనవరి 15మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలో మల్లికార్జున స్వామి జాతరకు భక్తులు విశేషంగా హాజరై స్వామివారిని దర్శించుకుని మొక్కులు సమర్పించుకుంటారు. బుధవారం మల్లికార్జున స్వామి జాతరకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వరరావులు వేర్వేరుగా హాజరై స్వామి వారిని దర్శించి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కట్ట వెంకటయ్య, కమిటీ పాలక మండలి సభ్యులు పలు పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆడపడుచులకు ముగ్గుల పోటీలు .

నవతెలంగాణ-చెన్నారావుపేట
సంక్రాంతి సంబరాల్లో భాగంగా తెలుగింటి ఆడపడచులకు ముగ్గుల పోటీలను గ్రామంలోని కొసవాడలో కంది కృష్ణ చైతన్యరెడ్డి, రవి చైతన్యల ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో 105 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ ముగ్గుల పోటీ మహిళ సమైక్యతకు, మహిళలలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని పెంపొందించుటకు దోహదపడుతాయన్నారు. అనంతరం పోటీలలో పాల్గొన్న మహిళలు వేసిన ముగ్గులను చూసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూతల రాజు, రాయరాకుల శ్రీకాంత్, పర్న రాజేష్, ఉప్పుల రాంప్రసాద్, అడప యశ్వంత్, వడ్లకొండ శ్రీకాంత్, వైనాల శ్రీరామ్, అఖిల్ కార్తీక్, అరవింద్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఏనుగల్లులో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-పర్వతగిరి
మండలంలోని ఏనుగల్లులో సంక్రాంతి పర్వ దినాన్ని పురస్కరించుకుని మహాసేన యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈపోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తతీయ, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు జంగిల్ సునీల్, ఉపాధ్యక్షులు ముద్రబోయిన హరీష్, కోశాధికారి మారబోయిన రాజు, సభ్యులు కీసర రవి, అన్నం రవితేజ, మారబోయిన చిన్న రాజు, వాకిటి రాజు, కొత్తపెల్లి రాకేష్, కానిగంటి దిలీప్, నర్రా అజయ్ దాతలు గూడ నరేందర్ వర్మ తొర్రి లక్ష్మణ్ యాదవ్, వక్కల రాజు యాదవ్, శీలం నాగరాజు, వెంకటాచార్యులు స్థానికులు పాల్గొన్నారు.

పైడిపెల్లిలో.. ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-కాశిబుగ్గ
గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లిలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా అరుణాకర్ మాట్లాడుతూ మహిళలలో దాగి ఉన్న ప్రతిభను వెలిక్కి తీయడానికే పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరం వారికి తెలియజెప్పే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం పోటీలో గెలుపొందిన విజేతలకు అరుణాకర్ బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్ను యుగంధర్, జన్ను అనిల్, లింగం శ్రీను, ఇటికల సాంబయ్య, జన్ను రంజిత్, ఎర్రం రమేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌జీఎఫ్ ఫౌండేషన్ చేయూత

ఆపరేషన్‌కు రూ.లక్ష ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నెల్లికుదురు:
చేయి చేయి కలుపుదాం నిండు ప్రాణానికి సహాయాన్ని అందిద్దాం, అంటూ ఎన్‌జీఎఫ్ అధ్యక్షులు యాకాంతంగౌడ్ పిలుపునిచ్చారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎండీ.సలీమా గత కొంతకాలంగా లివర్ వ్యాధితో బాధపడుతోంది. చాలామంది వైద్యులకు సూచించారు. చాలా డబ్బు ఖర్చయింది. లివర్ మార్పిడి ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచించారు. ఇందుకురూ.30 లక్షల ఖర్చు అవుతుందని తెలిపారు. అంత డబ్బు లేక కుటుంబం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఎన్‌జీ ఎఫ్ సభ్యులు స్వతహాగా సలీమా ఆపరేషన్ కోసం రూ.1 లక్ష బుధవారం ఎన్ జీఎఫ్ అధ్యక్షులు యాకాంతం గౌడ్ గౌడ్, జనరల్ సెక్రెటరీ మహిపాల్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యకమంలో ఎన్‌జీఎఫ్ సభ్యులు తాళ్ల ప్రభాకర్‌రెడ్డి, అక్కర శ్రీనివాసచారి, నలుమాస దిలీప్‌కుమార్, చిర్ర వెంకట్, రాపాక చందు, బొల్లు అశోక్ కుమార్, పెరుమాండ్ల సుమన్, అజయ్‌గౌడ్, ఎస్‌కే.అజీమ్, వేములకొండ ఉమేష్, శ్రీపాల్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐకేఎంఎస్ కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:
కేసముద్రం మండలంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఈనెల 17న పాకాల కొత్తగూడం సెంటర్‌లో ఉమ్మడి ఖమ్మం, వరంగల్, జిల్లాల అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ సదస్సు కరపత్రాలు ఆవిష్కరించారు ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కామ్రేడ్ రెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినా ఎన్నికల ముందు వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీలను నేటికీ అమలు పరచలేదన్నారు. ఈనెల 17న పాకాల కొత్తగూడ అంగడి సెంటర్‌లో జరిగే ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ సదస్సుకు రైతులు కూలీలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అజ్మీర సుందర్, బిచ్చు బానోతు రాము, వీరన్న ,నవీన్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గణపతి సచ్చిదానంద స్వామి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:
కేసముద్రం మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ సమీపంలోఅవధూత దత్త పీఠాధిపతులు పరమ గణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్య ఆశీస్సులతో దత్త విజయానంద తీర్థ స్వామీజీ 48వ జన్మదినాన్ని పురస్కరించుకొని కేసముద్రం దత్త హ్యూమన్ సర్వీసెస్ , దత్త భక్తుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి , తేరాల శ్రీనివాస్, తేరాల వీరభద్రరావు, బండారు దయాకర్, దామర కొండ ప్రవీణ్, రావుల మురళీ, వెంకన్న, వెంకటాచారి, వాలంటీర్లు కొప్పుల శంకర్, యూ.వంశీ కుమార్, కన్న వేణు, మడూర్ లింగమూర్తి , వెలిశాల దయానంద్, శీలం శ్రీనివాస్, బొల్లోజు వీరన్న, పూర్ణకంటి భాస్కర్, సోమేశ్వర్, విశ్వేశ్వర్, కొప్పుల గణేష్, రాజకుమార్, నమస్ దత్త, తదితరులు దత్త భక్తులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-బయ్యారం:
మండలంలోని ఇర్సులాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు కార్యక్రమ నిర్వాహకులు బహుమతులు అందజేశారు. బహుమతుల దాత మాసిరెడ్డి శరత్‌రెడ్డి తల్లిదండ్రులైన మాసి రెడ్డి వెంకన్న, వసంత దంపతుల చేతుల మీదుగా విజేతలకు నగదు, స్టీల్‌బాక్స్‌లు అందజేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగుల ఐలయ్య, నాయకులు రాసమల్ల వికాస్, గజ్జి అప్పయ్య, పిండిప్రోలు రామ్మూర్తి, బండమీది సంపత్, తునికి పాటి నరేష్, రేఖ యాకయ్య, రేఖ రామకృష్ణ, నరేష్, మాసిరెడ్డి శరత్, కొంగ నవీన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మానవసేవే మాధవసేవ

నవతెలంగాణ-తొర్రూరు
సమాజ సేవకు ప్రతిఒక్కరూ పూనుకోవాలని వరంగల్ నెహ్రూ యువ కేంద్రం సూపరిండెంట్ బానోతు దేవీలాల్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి వారోత్సవాలలో భాగంగా బుధవారం డివిజన్ కేంద్రంలోని పలు ఆసుపత్రుల్లో నెహ్రూ యువ కేంద్రం వరంగల్ జిల్లా యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు సమాజసేవ దినోత్సవాన్ని నిర్వహించారు. వివిధ చోట్ల పండ్లు పంపిణీ చేశారు . దీనిలో భాగంగా తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని నిర్మల హాస్పిటల్ పేషంట్లకు, అన్నారం రోడ్డు రాజేందర్ రెడ్డి హాస్పిటల్ వెనక వైపు గుడారాలలో నివసిస్తున్నటువంటి నిరాశ్రయులకు, గోశాలలో గోవులకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్, యూత్ ప్రధాన కార్యదర్శి లునావత్ అఖిల్, బానోతు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు ప్రారంభం

నవతెలంగాణ కేసముద్రంరూరల్:
మంగళవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సీపీఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి, తాడబోయిన లింగమ్మ ఆధ్వర్యంలో కల్వల గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. లింగమ్మ మాట్లాడుతూ ప్రతి సంక్రాంతికి పండుగ సందర్భంగా మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ మన దేశ , రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ మహిళలకు మనోధైర్యాన్ని ఇవ్వడానికి ఈ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామన్నారు. జనవరి 26న విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న సీపీఐ(ఎం) పార్టీ శాఖ సభ్యులు తాడబోయిన శ్రీశైలం, సుంకరి వెంకన్న ,సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం అధ్వర్యంలో పోటీలు

నవతెలంగాణ-గార్ల:
సీతంపేట గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, తాడు గుంజుడు, ఉట్టి కొట్టే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను ఆసంఘం జిల్లా నాయకులు గడ్డిపాటి రాజారావు ప్రారంభించి మాట్లాడారు. నిరంతరం వంట పనులు, ఇంటి పనులు చేస్తూ శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్న మహిళలను ప్రోత్సాహించేందుకు ఈ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈపోటీలకు దాతలు గడ్డి పాటి రాజారావు, ధారావత్ బుజ్జి, పైసా రాజిరెడ్డి, ఎడ్ల వెంకటేశ్వర్లు, ధారావత్ నాగేష్, ధారావత్ కైబాబుల సహకారంతో గెలుపొందిన విజేతలు కబ్బాకుల అఖిలకు ప్రథమ, బానోత్ సౌజన్యకు ద్వితీయ, బానోత్ పద్మకు తృతీయ, బొడ రుక్కికి బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ధారావత్ కైబాబు, ధారావత్ బుజ్జి, ఎడ్ల వెంకటేశ్వర్లు, పైసా రాజిరెడ్డి, ధారావత్ నాగ, గ్రామపెద్దలు, యువత, మహిళలు తదితరులు ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవరెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు



యువత విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదేళ్ల యాదవ రెడ్డి అన్నాడు. మండలంలోని వస్రాంతండాలో కనుమ పురస్కరించుకొని కబడ్డీ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు రూ.5016 బహుమతులను అందజేసే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈగ్రామంలో ప్రతి ఒక్క యువకుడు మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈకార్యక్రమంలో వస్రాంతండా గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్, మధు జితేందర్, దేవుడు క్రీడాకారులు యువత పాల్గొన్నారు.

కన్నుల పండువగా 'ఏనే రామస్వామి' జాతర

నవతెలంగాణ-పెద్దవంగర:



సంక్రాంతి పర్వదినాన ప్రతి ఏడాది గంట్లకుంట గ్రామంలో నిర్వహించే ఏనే రామస్వామి జాతర మంగళవారం కన్నుల పండువగా జరిగింది. ఆలయ అర్చకులు మాడ భూషిని వెంకటరమణా చార్యులు, కొమలందూరి వరదాచార్యులు సీతారామచంద్రస్వామి వారిని అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండే సీతారామచంద్రస్వామిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి పెద్దఎత్తున చేరుకున్నారు. ప్రజలు క్యూలైన్లలో నిలుచుని, సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈజాతరలో ఎడ్ల బండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. మండలం చుట్టూ ప్రాంతాల ప్రజలు, జనగాం, సూర్యాపేట జిల్లా ప్రజలు సైతం జాతరకు తరలివచ్చారు. జాతరకు ఎడ్ల బండ్లను ప్రత్యేకంగా అలంకరించుకుని, ఆలయం చుట్టూ ఉత్సాహంగా తిప్పుతూ భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. ముఖ్యంగా జాతరకు యువతీయువకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి, కేరింతలతో సందడి చేశారు. పంచాయతీ కార్యదర్శి శ్రీను నాయక్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముత్తినేని సోమన్న ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాతర ఏర్పాట్లు చేశారు. దాతలు బండి సతీష్, రావుల సత్యనారాయణ, రావుల యాకయ్యల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎస్సై క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

గంజాయి పట్టివేత

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:
కేసముద్రంలో గంజాయి పట్టుబడింది. విశ్వసనీయ సమాచార మేరకు కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజు, తన సిబ్బందితో కేసముద్రం మండలంలో కోరుకొండ పల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా ఓ కారులో పటాన్ అస్లాం ఖాన్, వెదుల ప్రదీప్ కుమార్ వైజాగ్ సమీపంలోని సీలేరు నుండి గంజాయి తరలిస్తున్నారు. దీంతో వారిని అదుపులోకి తీసుకొని ఐదు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ. లక్ష 25 వేల విలువ ఉంటుందని పోలీసులు తెలిపారు. ఒక కారు, రెండు మొబైల్ ఫోన్లు సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేసినట్లు మహబూబాద్ రూరల్ సీఐ సర్వయ్య తెలిపారు. మహబూబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్సై మురళీధర్‌రాజ్, సిబ్బంది రాజు, రామకృష్ణ, మహేందర్ వెంకన్న, మధులను మహబూబాబాద్ ఎస్పీ అభినందించారు.

గండి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:
కేసముద్రం మండల కల్వల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో లింగాల పిచ్చయ్య గంట అశోక్ రెడ్డి, సింగంశెట్టి ఏకాంతం, బొగ్గుల శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:
కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో లక్ష డప్పుల వేల గొంతుకల ప్రదర్శన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంటిపూడి అరుణ్‌కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంద విక్రమ్ మాదిగ, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్‌లు పాల్గొని మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభకు మాదిగలు ఉద్యోగస్తులు, విద్యార్థులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 17నమహబూబాబాద్ జిల్లా కేంద్రానికి గౌరవ మందకృష్ణ మాదిగ వస్తున్నారని, ప్రజలు, డప్పు కళాకారులు, మేధావులు ఈసమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర నాయకులు మంద సాయిబాబా, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మంద ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు మంద మహేష్, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు మంద శ్రీనివాస్, పోలేపాక ఉప్పలయ్య ఎమ్మార్పీఎస్ ఉద్యోగుల సంఘం మండల నాయ కులు పందుల శివరాజ్, ఎమ్మార్పీఎస్, గ్రామ నాయకులు పందుల అనిల్, నాగేంద్రబాబు, మహేష్, తరుణ్, సిద్దూ తదితరులు పాల్గొన్నారు.